Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com
Published from mahabub nagar సంపుటి :24 సంచిక :250 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శుక్రవారం 02 జనవరి 2026 పేజీలు :12 వేల రూ5 /-



## కొత్త ఏడాది విషాద ఘటనలు

**హైదరాబాద్, జనవరి 1:**తెలుగు రాష్ట్రాల్లో 2025కు వీడ్కోలు పలుకుతూ, 2026కు స్వాగతం పలికే క్రమంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో విషాదాలు చోటు చేసుకున్నాయి. పల్లె నుంచి పట్టణం వరకు సామాన్యులు, సెలబ్రిటీలు అంతా ఉత్సాహంగా వేడుకల్లో మునిగిపోయారు. పలు చోట్ల జరిగిన ఘోర ప్రమాదాలు, ఘర్షణలు పండగ పూట తీరని దుఃఖాన్ని నింపాయి.నంతపురంలో అమానవీయ ఘటన అనంతపురం జిల్లా రాప్తాడు మండల పరిధిలోని హార్మోనీ సిటీలో అమానవీయ ఘటన జరిగింది. కొత్త సంవత్సరం సందర్భంగా ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ మంగ్లీ సహా ఇతర సెలబ్రిటీలు భారీ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ పనుల కోసం వెళ్లిన షౌకత్ అనే కుర్రాడు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయాడు. జనరేటర్ పవర్ సప్లైలో తలెత్తిన - మిగతా3లో

## హామీల అమల కోసం
# కసరత్తు...

**హైదరాబాద్, జనవరి 1:**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతుంది. అయితే ఇచ్చిన హామీలు ఎంత మేరకు అమలు చేసిందన్న దానిపై కేవలం ఉప ఎన్నికల ఫలితాల ఆధారంగా చూడలేం. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి సాధారణ ఎన్నికల సమయానికి బయటపడుతుంది. రెండేళ్లలో సిక్స్ గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటున్నా ప్రజల్లో మాత్రం పెద్దగా అనుకూలత ప్రభుత్వం పట్ల లేకపోవడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే కాంగ్రెస్ మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెబుతున్నారు. తానే ముఖ్యమంత్రిని అని కూడా ప్రకటించుకున్నారు. కానీ 1995 నుంచి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, 2014 తర్వాత విభజన జరిగిన తెలంగాణలోనూ రెండుసార్లు ఒకే ప్రభుత్వం ఏర్పాటైంది. కానీ ప్రజలు ఆ ప్రాతిపదికగా ఓటు వేస్తారనుకోవడం మాత్రం అనుకోవడం ఖచ్చితంగా అత్యాశే అవుతుంది. 2028 లో తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరగాల్సిన సమయంలో 2026లోకి మరికొద్ది గంటల్లో అడుగు పెట్టబోతున్నాం. అంటే చివరి ఏడాది ఎన్నికల సంవత్సరం. ఏం చేసినా రేపటి నుంచి రెండేళ్లు మాత్రమే రేవంత్ సర్కార్ కు



సమయం ఉంది. ప్రజల - మిగతా3లో

## కేంద్ర, రాష్ట్రం దాడులు చేస్తున్నాయి



**హైదరాబాద్, జనవరి 1:**క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు, కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఉన్న పరిస్థితులు తిరిగి వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని - మిగతా3లో

## అస్త్రాలు..శస్త్రాలు..
# రెడీ...



**హైదరాబాద్, జనవరి 1:**బహిరంగ సభ అయినా..మీడియా సమావేశం అయినా..చిట్ చాట్ అయినా..సందర్భం ఏదైనా మాజీ సీఎం కేసీఆర్ పేరు ఎత్తకుండా సీఎం రేవంత్ రెడ్డి ఉండలేరు. పోనీ కేసీఆర్ పేరు తీసుకుని వదిలేస్తారా అంటే..ఎడాపెడా మాటలు తూటాలు పేలుస్తారు. బహిరంగ సభలు, మీడియా సమావేశాల్లో కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్న మాటలకు ఇప్పటికే బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లు, కేసీఆర్ అభిమానులు హర్ట్ అవుతున్నారట.అలాంటిది కేసీఆర్ అసెంబ్లీకి వస్తే..వివిధ అంశాలపై చర్చ సందర్భంగా కేసీఆర్‌పై నోరుజారకుండా ఉంటారా.? ఇదే ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను ఆందోళనకు గురిచేస్తున్న అంశమట. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని సవాల్ విసురుతున్నారని డౌట్ పడుతున్నారట బీఆర్ఎస్ లీడర్లు. బాస్ సభకు వెళ్తే మంచిదా.? లేకపోతే ప్రెస్‌మీట్లకే పరిమితమైతే బెటరా అనే డైలమాలో ఉన్నారట కారు పార్టీ ముఖ్యనేతలు. 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు గులాబీ బాస్ హాజరవుతారన్న టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ రసవత్తరంగా జరగనుందని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు వచ్చి చర్చల్లో పాల్గొంటారన్న ప్రచారం సామాన్య జనంలో క్యూరియాసిటీని పెంచుతోంది.అయితే కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయోనన్నదానిపై గులాబీ లీడర్లు ఆందోళన చెందుతున్నారట. కేసీఆర్ గౌరవానికి సభలో భంగం వాటిల్లే ఛాన్స్ ఉందని గులాబీ పార్టీ ముఖ్యనేతలు ఆవేదన - మిగతా3లో

## హైదరాబాద్ లో
# మరో జిల్లా..

**హైదరాబాద్, జనవరి 1:**రిపాలనా సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త జిల్లాను ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో జిల్లాల పునర్విభజన ప్రక్రియను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పోలీస్ కమిషనరేట్ల పరిధులకు అనుగుణంగా జిల్లాల హద్దులను మార్చడం ద్వారా ప్రజలకు, శాంతిభద్రతల నిర్వహణకు సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణలో మరో కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. రాజధాని హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల



పునర్విభజనకు ప్రభుత్వం - మిగతా3లో

# నదిలో విషపదార్థాలు, రసాయనాలు

**నల్గొండ, జనవరి 1:**తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో సాగు,వేలాది గ్రామాలకు తాగునీటిని కృష్ణా నది అందిస్తోంది.అంటే ఏకంగా రెండు రాష్ట్రాల ప్రజలకు జీవనాధారం కృష్ణానది. అలాంటి కృష్ణమ్మ జలాలు రోజురోజుకూ కాలుష్యనీరుగా మారుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని యథేచ్ఛ గా వదిలేయడం, రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా పారిశ్రామిక వ్యర్థాలు రసాయనాలు కలపడంతో కృష్ణా జలాలను నేరుగా తాగడానికి సందేహ పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొద్ది రోజులుగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో 7 మండలాలు,113 గ్రామాలకు తాగునీరు నిలిచిపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.తక్షణమే కృష్ణా నదీ పరిరక్షణ, ప్రక్షాళన, కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళుతున్నారు అని స్థానికులు ఆందోళన చేస్తున్నారు. దీనిని గమనించిన మట్టపల్లి ప్రజలు,దేవాలయ సిబ్బంది, ఆలయ ధర్మకర్తలకు విషయం చెప్పడంతో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు సోషల్ మీడియా వైరల్ కావడంతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలుషిత నీటి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.హుటాహుటిన ఇరిగేషన్ శాఖ కోదాడ డివిజన్ ఎస్ఈ నాగభూషన్ కృష్ణ మట్టపల్లిలోని నదిని,నదిలోని నీటిని అధికారులతో పరిశీలించి నీటి శాంపిల్స్ సేకరించారు.అదే విధంగా నదిలో కలుషితమైన రసాయనాలను తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారునదిలోని నీటిని ఇతర అవసరాలకు



వాడుతున్నామని, ప్రస్తుతం మంచి నీటి కోసం బోరు నీటినే వాడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. దీంతో బోరు నీరు కూడా కలుషితమయ్యేలా ఉన్నదని,తద్వారా చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చేపలు పట్టేం దుకు వెళితే నదిలో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానిక జాలర్లు చెప్పారు.కృష్ణానది కలుషితమవుతోన్న సమయంలో ఉ. జలాల పరిరక్షణ, ప్రక్షాళన కోసం తక్షణమే ఇరు రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని మట్టపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో సరైన మురుగు శుద్ధి కేంద్రాలు లేకపోవడం ఉన్నవి కూడా నిండిపోవడంతో పరిశ్రమల వ్యర్థాలను వైజాగ్ వరకు తీసుకెళ్లి సముద్రంలో కలపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇది ఖర్చుతో కూడుకొని ఉండటంతో పరిశ్రమల అధికారులు మార్గమధ్యలోనే ప్రైవేటు వ్యక్తుల ద్వారా నదీ జలాల్లో కలిపేస్తున్నారనిఉ ఫలితంగా - మిగతా3లో

## మున్సిపల్స్
# సందడి....

**హైదరాబాద్, జనవరి 1:**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. పోలింగ్ కేంద్రాలు, వా ర్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. తదనుగుణంగా మున్సిపల్ అ ధికారులు చర్యలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రకారం పోలింగ్ కేం ద్రాల వారీగా ఓటర్లను విభజించే పనిలో ని మగ్నమయ్యారు. ముసాయిదా ఓటరు జా బితాను జనవరి ఒకటో తేదీన ప్రకటించాలనే ఈసీ ఆదేశాలకు అనుగుణంగా వ్యవ హరిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు ఎక్కువ సమయం లేకపోవడంతో వార్డుల పునర్విభజన జోలికి వెళ్లకుండా పాత వార్డుల ప్రకారమే నిర్వహించే అవకాశముంది.ఇదిలావుంటే మున్సిపల్ ఎన్నికలకు సై అంటున్న ఆశావహులు తమ ప్రయత్నాలను షురూ చే శారు. బరిలో ఉంటామని తెలిపేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడు తూ ఓటర్లను ఆకర్శించే పని లో పడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయి. సం గారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, ఆందోల్, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, కోహీర్, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీలు ఉండ గా, మెదక్ జిల్లాలో రామాయంపేట, తూ ప్రాన్, నర్సాపూర్, మెదక్ ఉన్నాయి. అలాగే సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మున్సిపాలిటీలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా ఓటర్లతో కూడిన ము సాయిదా జాబితాను ఈనెల 31న



ప్రకటించాలని ఎస్ఈసీ స్పష్టం చేసిం ది. దీంతో గడువులోపు జాబితా ఎలాగైనా సిద్ధం చేసే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల సమయం నాటి ఓటర్ల జాబితాలను రెవె న్యూ అధికారుల నుంచి తెప్పించుకున్నారు. జవవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో కమిషనర్ స మావేశం, 6న జిల్లా కేంద్రాల్లో ఎన్నికల అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. మొత్తంగా అభ్యంతరాలను పరిష్క రించి 10న తుది ఓటరు జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల వివరాలు వార్డుల వారీగా - మిగతా3లో

వార్తాతరంగాలు శుక్రవారం 02 జనవరి 2026

## సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పరిఢవిల్లేనా?

ప్రజాస్వామ్య సౌధం నాలుగు స్తంభాలపై నిలిచి ఉంది. చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయ వ్యవస, మీడియా. ఈ నాలుగు స్తంభాలలో ముఖ్యమైన చట్టసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలదే. ముఖ్యంగా లోక్‌సభ శాసనసభలకు ఐదేళ్లకొకసారి లేదా కాస్త ముందుగా గాని ఎన్నికలు నిర్వహిస్తుండగా మిగిలిన స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారు. ఐదేళ్లు నిండిన తర్వాత వీటికి ప్రత్యేక అధికారులు నియమించి పాలన సాగిస్తున్నారే కానీ ఏదో ఒక కుంటిసాకుతో వాటికి ఎన్నికలు జరపడం లేదు. ఫలితంగా వాటికి రావలసిన కేంద్ర నిధులు విడుదల కాక అభివృద్ధి పడకేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. ఏదో విధంగా అబద్ధపు ప్రచారాల తోనూ, అలవికాని హామీలతోనూ ఓటర్లను ఆకర్షించవచ్చు. తమ ఓటు షేర్ పెంచుకునే ప్రయత్నం చేయవచ్చు. అధికార పక్షం బలప్రదర్శనకు, అంతో ఇంతో అధికార దుర్వినియోగానికి మంచి అవకాశం. కాగా ప్రతిపక్షాలకు విమర్శల బాణాలు సంధించడానికి, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే దానికి సువర్ణ అవకాశం. పోటీ చేసే అభ్యర్థులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఫలితాల ప్రకటన వరకు గొప్ప టెన్షన్. తెగించి ఖర్చు చేస్తున్నా అందుకు అనుకూలమైన ఫలితం వస్తుందో లేదో అన్న ఆందోళన వారిని ఆవహించి ఉంటుంది. ఎన్నికల కమిషన్ కంటపడకుండా ఖర్చు చేయాలి. అందరినీ 'సంతృప్తి' పరచుకుంటూ పోవడం అతడికి అత్యవసరం. ఈ మహా ప్రక్రియలో చివరి బకరా ఓటరు. ఆశించి భంగపడటం అతడి నైజం. అందుకే ఈ మధ్య అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగుపడతాయని సగటు ఓటరు విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే సొమ్మునే ఆశిస్తున్నాడు, దానికి ఆశపడుతున్నాడు. మన వ్యవస్థలో ఎన్నికల అక్రమాలు, నిబంధనల అతిక్రమణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. పోటీ అభ్యర్థులను బెదిరించడం, లొంగదీసుకునే ప్రయత్నం చేయడం, కొంతమంది అభ్యర్థులతో లోపాయకారి ఒప్పందాలు నేటి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు రోజు జరిగే అక్రమాలకు, దుర్మార్గాలకు అంతులేకుండాపోయింది. పోలింగ్‌నాడు కూడా ఓటరుకు తన ఓటు తాను వేసేంతవరకు నమ్మకం లేదు. అంటే ప్రతిచోట ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుండగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతున్నది. జాతీయ స్థాయిలో కార్పొరేట్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాల కోసం వందల వేల కోట్లు పార్టీలకు విరాళాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నాయి. గతంలో పెద్ద పదవులకు అంటే ఎంపి, ఎంఎల్ఎ లాంటి వాటికి విదేశాలలో ఉన్న వారు సైతం దేశానికి వచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి పోటీ చేయడం పదవులు అనుభవించడం మనకు అనుభవమే. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు విదేశాల నుండి 'దిగుమతి' అవుతున్నారు. కొంతమంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి లేదా పదవి విరమణ చేసి మరీ ఈ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేశారు. అంటే వారికి 'సేవా తత్పరత' ఎక్కువవుతున్నది. మాతృభూమిని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు వారు చెప్పుకోవడం సంతోషమే. కానీ అది ఐదేళ్ల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఇవ్వవలసిన తీర్పు మాత్రమే. మన దగ్గర మహిళా అభ్యర్థులు పదవులకు ఎంపికైనా కానీ వారి 'మగమహారాజు'లే పరిపాలిస్తుంటారు. అనధికార పరిపాలకులుగా చలామణి అవుతుంటారు. పదవులు మహిళలకు, అధికారాలు వారి భర్తలకు. కొన్ని సందర్భాలలో సమావేశాలకు సైతం వారి భర్తలే హాజరై చర్చల్లో పాల్గొంటూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించడం శోచనీయం. మాటల్లోని మహిళాభ్యున్నతి గడప దాటడం లేదు. తరతరాలుగా జీర్ణించుకొని పోయిన పురుషాధిక్యం సమాజంలో మహిళలకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పరచుతూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. కొన్నిచోట్ల దళిత గిరిజన సర్పంచులపై ఆ గ్రామంలోని ఆధిపత్య కులాలు తమ పెత్తనం చెలాయిస్తుండటం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తారు లేదా నిర్లక్ష్యం చేస్తారు. వీరు రాష్ట్రం మొత్తానికి లేదా దేశం మొత్తానికి బాధ్యులు అనే విషయం మరవడం బాధాకరం. పదవి స్వీకారం నాడు ఏ వ్యక్తికి, ప్రాంతానికి అనుచితంగా లేదా పక్షపాతంతో వ్యవహరించబోమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. ప్రజలు ప్రశ్నించడం మానుకున్నారు. ప్రశ్నించిన వాడి ఉనికి ప్రశ్నార్థకమవుతున్నది. అందుకే అవినీతికి అంతులేకుండా పోతున్నది. న్యాయం అందడానికి, పొందడానికి కాలము, డబ్బు ఖర్చవుతున్నాయి. సామాన్యుడి సహనానికి పరీక్షగా మారింది. రాజకీయాలలో డబ్బు జోక్యం ఎక్కువైంది. అందుకే గతంలో లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, సంఘ సంస్కర్తలు రాజకీయాలు నడపగా నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మద్యం వ్యాపారులు, నేరచరితులు రాజకీయాలను ఆక్రమించారు, విలువలను పాతరేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్నారే కానీ వాటిని ప్రక్షాళన చేయలేకపోతున్నారు. అందులో విజయం సాధించలేకపోతున్నారు. రేపటి తరానికి దిశానిర్దేశం చేయలేకపోతున్నారు. రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు లాగా ఒక నిర్దిష్టమైన అర్హత లేకపోవడం ఈ వ్యవస్థ దురదృష్టం. ఓటుకు ఈసారి గిరాకీ మరీ పెరిగింది. దూరతీరాలలో ఉన్న వారు సైతం తమ సొంత ఊరుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు అభ్యర్థుల ఖర్చుతో. ఒక పెద్ద మనిషి ప్రత్యేకించి విదేశాల నుండి విమానంలో విచ్చేసి తన హక్కును కాపాడుకొని ఓటు విలువ తెలియజేశాడు. నిన్నమొన్నటి ఎన్నికలలో ఒకచోట ఒక ఓటు విలువ 40 వేలు పలికినట్లుగా చదివాం. కొన్ని చోట్ల కోట్లు చేతులు మారుతున్నట్టుగా చదువుతున్నాం. అంతో ఇంతో ఈ దేశంలో ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన టిఎన్ శేషన్ సదాస్మరణీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో జిల్లాకు ఒక శేషన్ కూడా సరిపోడేమో! ఆ పిల్లిమెడలో గంటకట్టేది ఎవరో? ఆశగా ఎదురు చూద్దాం. ఇక గ్రామాల్లో శాంతి నెలకొంటుందని, అవి అభివృద్ధి పథంలో సాగుతాయని కోరుకుందాం.

# వడివడిగా టాప్ 3 అడుగులు..

భారత్ 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. 8.2 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందిన భారత్.. 2030 నాటికి జర్మనీని సైతం వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ వినియోగం, ప్రభుత్వ సంస్కరణలే ఈ చారిత్రక విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని నిపుణులు చెబుతున్నారు.ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంపై భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. తన అదుతీమైన వృద్ధి పథంతో జపాన్‌ను వెనక్కి నెట్టి.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేస్తూ.. దేశ ఆర్థిక బలం 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు అమెరికా, చైనా, జర్మనీ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు.. మూడో స్థానంలో ఉన్న జర్మనీని వెనక్కి నెట్టేందుకు భారత్ ఉవ్విళ్లూరుతోంది.ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా అగ్ర స్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో చైనా ఉంది. తాజాగా జపాన్‌ను అధిగమించిన భారత్ నాలుగో స్థానానికి చేరుకుని.. ఇక మూడో స్థానంలో ఉన్న జర్మనీకి గట్టి పోటీనిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం అదుతీమైన వృద్ధిని సాధించింది. అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ.. దేశీయంగా ప్రైవేట్ వినియోగం భారీగా పెరగడం, పటిష్టమైన ఆర్థిక సంస్కరణల వల్ల ఈ విజయం సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఇదే వేగాన్ని కొనసాగిస్తే.. రాబోయే 2.5 నుంచి 3 ఏళ్లలోనే జర్మనీని వెనక్కి నెట్టి.. 2030 నాటికి 7.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్, మూడీస్ కూడా భారత ఆర్థిక వృద్ధిపై ప్రశంసలు కురిపించాయి.ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం, నిరుద్యోగిత శాతం తగ్గడం, ఎగుమతులు భారీగా పెరగడం




వంటి అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయి. రాబోయే నాలుగేళ్లలో అంటే 2030 నాటికి భారత్ 7.3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమీగా ఎదుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వేగవంతమైన పురోగతి అమెరికా, చైనా వంటి దేశాల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. భారత్ జీడీపీ పెరుగుదల రేటు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండటం ఈ మార్పుకు కారణం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను 'స్థిరంగా లేని' డెడ్ ఎకానమీ అని విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలకు మన దేశంలోని విపక్ష నేతలు వంత పాడారు. అయిత ఎవరేమన్నా.. దేశ ఆర్థిక పురోగతి మాత్రం ఆగడం లేదు. వేగంగా దూసుకుపోతోంది.భారత ఆర్థిక బలోపేతాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో అమెరికా అధిక టారిఫ్‌లు విధించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో పెరిగిన ఉద్రిక్తతలకు సూచిక. చైనా కూడా అంతర్గత సమస్యలు, సరిహద్దు విషయాల్లో భారత్‌ను రెచ్చగొడుతోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను ఉత్తేజపరచడం ఈ వ్యూహంలో భాగమే.భారత ప్రభుత్వం రక్షణ, ఆర్థిక రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెంచుతోంది. స్వయం సమృద్ధి, ఆధునికీకరణ కార్యక్రమాలు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచ శక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. భారత్ పొరుగు దేశాల్లో ప్రభావం పెంచుకునేందుకు కృషి చేస్తున్నారు.అమెరికా, చైనా భారత ఆర్థిక ఆవిష్కరణలను సహించలేకపోతున్నాయి. పొరుగు దేశాలపై పన్నులు, రాజకీయ ఒత్తిడి ద్వారా భారత్‌ను అడ్డుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ భారత్ అడుగులు ఆపకుండా ముందుకు సాగుతోంది. 2030 నాటి మూడో స్థానం ఈ పోరాటంలో విజయానికి చిహ్నం.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో.. దేశ స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి ఎగువ మధ్య ఆదాయ దేశంగా ఎదగాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో బలమైన నిర్మాణాత్మక సంస్కరణలు, సామాజిక పురోగతి దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఇక భారత్ ఇకపై కేవలం విదేశీ సహాయం పొందే దేశం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా అవతరించింది. అనేక దేశాలకు ఆర్థిక సహాయం, రుణాలను అందిస్తోంది. బడ్జెట్ గణాంకాల ప్రకారం.. భారత్ నుండి అత్యధిక ఆర్థిక సహాయం పొందిన దేశం భూటాన్. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భూటాన్ దాదాపు రూ.2,068.56 కోట్ల సహాయం పొందింది. అయితే ఈ మొత్తం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువ. 2023-24లో భూటాన్ కోసం సవరించిన సంఖ్య రూ.2,398.97 కోట్లు. భూటాన్ తర్వాత నేపాల్, మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలు భారతదేశం సహాయ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి.భూటాన్‌కు రూ.2,068.56 కోట్లు, నేపాల్‌కు రూ.700 కోట్లు, మాల్దీవులకు రూ.400 కోట్లు ఇచ్చింది. అదనంగా మారిషస్‌కు రూ.370 కోట్లు, మయన్మార్‌కు రూ.250 కోట్లు, శ్రీలంకకు రూ.245 కోట్లు కేటాయించారు. ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికన్ దేశాలు రూ.200 కోట్లు అందుకోగా, బంగ్లాదేశ్ రూ.120 కోట్లు, సీషెల్స్ రూ.400 కోట్లు, లాటిన్ అమెరికన్ దేశాలు రూ.300 కోట్లు అందుకుంటాయి.మనం అనేక దేశాలకు రుణాలు ఇవ్వడంతో పాటు ఇతర దేశాల నుంచి మనం కూడా రుణాలు తీసుకుంటున్నాం. మార్చి 2020 చివరి నాటికి భారతదేశం బాహ్య రుణం దాదాపు రూ.558.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ప్రధానంగా వాణిజ్య రుణాలు, డిపాజిట్ల నుండి పెద్ద మొత్తంలో సహకారం కారణంగా ఉంది. కోవిడ్ మహమ్మారి సమయంలో భారతదేశం %మీవీజు% రంగం, ఆరోగ్యం, విద్య వంటి కీలకమైన సేవలకు మద్దతు ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి కూడా రుణాలు తీసుకుంది.

## అప్పు కోటి 75 లక్షలు...

# వడ్డీతో కలిసి 147 కోట్లు

**సింగపూర్, జనవరి 1:**అప్పులు తీసుకుంటే సకాలంలో చెల్లించాలి. లేకపోతే వడ్డీలు, వాటి మీద చక్రవడ్డీలు, ఫైన్లు ఇలా తడిసిమోపెడు అవుతూ ఉంటాయి. అప్పు తీర్చలేని పరిస్థితి ఉంటే.. అసలు రుణాలు తీసుకోకపోవడమే బెటర్ అంటూ ఎంతో మంది ఆర్థిక నిపుణులు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ చాలా మంది అదే ఊబిలోకి చిక్కుకుపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలా ఎంతో మంది అప్పులు తీసుకుని.. వాటిని కట్టలేక తిప్పలు పడుతూ ఉన్న ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడ్డవారు ఎంతో మంది ఉన్నారు. తాజాగా సింగపూర్‌కు చెందిన ఒక వ్యక్తి రూ.1.75 కోట్ల అప్పు తీసుకుంటే.. వడ్డీ, పెనాల్టీల కారణంగా అది ఏకంగా రూ.147 కోట్లకు చేరిన విస్తుపోయే ఉదంతం వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారాన్ని పరిశీలించిన సింగపూర్ హైకోర్టు జడ్జి ఫిలిప్ జేయరత్నం.. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఈ ఘటన మనస్సాక్షిని కలిచివేసేది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగపూర్‌లోని ఒక లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారి వద్ద ఆ వ్యక్తి.. అప్పు తీసుకోగా.. అది అతడి జీవితాన్నే తలకిందులు చేసింది. 2010లో ఆ వ్యక్తి తన అవసరాల కోసం సుమారు రూ.1.75 కోట్ల అప్పు తీసుకున్నాడు. అందుకు నెలకు 4 శాతం (ఏడాదికి 48 శాతం) చొప్పున ఒప్పందం కుదుర్చుకున్నాడు.వాయిదా చెల్లించడం ఆలస్యమైతే నెలకు 8 శాతం అదనపు వడ్డీ, ఆలస్యంగా చెల్లిస్తే.. ప్రతీ నెలా రూ.1.75 లక్షలు ఫైన్‌గా నిర?యించారు. దీంతో అది కేవలం 4 ఏళ్లలోనే అంటే 2014 నాటికి ఆ అప్పు రూ.21 కోట్లకు చేరింది. 2021 నాటికి అది ఏకంగా రూ.147 కోట్లకు ఎగబాకింది. అతడు తీసుకున్న అప్పు కొండలా పేరుకుపోయి అప్పు తీర్చలేకపోయిన తరుణంలో తన సొంత ఇంటిని ఆ వడ్డీ వ్యాపారికి విక్రయించాల్సి వచ్చింది. ఆ ఇంటిని రూ.14 కోట్లకుఆ వడ్డీ వ్యాపారి సంస్థ డైరెక్టరుకే అమ్మేసినప్పటికీ అతని అప్పు తీరలేదు. ప్రస్తుతం అతను అదే ఇంట్లో తన కుటుంబంతో కలిసి నెలకు సుమారు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల అద్దె చెల్లిస్తున్నాడు.అద్దె చెల్లించలేదనే కారణంతో డైరెక్టర్ కోర్టుకు వెళ్లగా.. ఆ అప్పు పెరిగిన తీరు చూసి సింగపూర్ హైకోర్టు జడ్జి ఆశ్చర్యపోయారు. అంత తక్కువ అప్పు అంత భారీ స్థాయికి ఎలా చేరిందనే దానిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. వడ్డీ వ్యాపారి కావాలనే మోసం చేశాడా లేదా చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించారా అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. రూ.1.75 కోట్ల అప్పు కోట్లలోకి చేరడం అన్యాయమని.. ఇది




సమాజ నియమాలకు విరుద్ధమని జడ్జి పేర్కొన్నారు.సింగపూర్‌లో 2015 అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారులు నెలకు 4 శాతానికి మించి వడ్డీ వసూలు చేయకూడదు. లేట్ పేమెంట్ ఫీజు నెలకు రూ.4200కు మించకూడదు. కానీ ఈ వ్యక్తి అప్పు 2010లో తీసుకోవడం వల్ల పాత నిబంధనల లొసుగులను వడ్డీ వ్యాపారి అనుకూలంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది.

# డాన్ ఇంట నగదు... వజ్రాలే... వజ్రాలు

**ఛండీఘడ్, జనవరి 1:**ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని నగదు 5 కోట్ల రూపాయలకు పైగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పాటు సుమారు 8 కోట్ల రూపాయల విలువైన బంగారం, వజ్రాల నగలున్న సూట్‌కేస్, 35 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల పత్రాలు దొరికాయి. మొత్తం కలిపి సుమారు 48 కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సోదాలు మంగళవారం మొదలై బుధవారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. అక్రమంగా సంపాదించిన డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులను, కరెన్సీ నోట్లను లెక్కించే యంత్రాన్ని కూడా పిలిపించారు. రాజకీయ అండతో ఇందర్జీత్ సింగ్ యాదవ్ బెదిరించి డబ్బులు వసూలు చేశాడని, ఈ డబ్బుతోనే అక్రమాలకు పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. యాదవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతను యూఏఈకి పారిపోయి ఉంటాడని అనుమానిస్తున్నారు.హరియాణాకు చెందిన ఇందర్జీత్ సింగ్ యాదవ్ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. అతడు యూఏఈ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండేవాడు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 30న దిల్లీలోని సర్వప్రియా విహార్‌లో ఉన్న ఇందర్‌జిత్ సన్నిహితుడి నివాసంలో ఈడీ సోదాలు మొదలుపెట్టింది. భారీ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు గుర్తించింది."ఇందర్జీత్ సింగ్ యాదవ్ అక్రమంగా బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ప్రైవేట్ ఫైనాన్షియర్ల నుండి బలవంతంగా డబ్బులు తీసుకోవడం, ఆయుధాలతో బెదిరించడం, ఇలాంటి అక్రమ కార్యకలాపాల ద్వారా డబ్బు సంపాదించడం వంటి వాటిపై మనీ లాండరింగ్ కేసు నమోదు చేశాం" అని ఈ కేసు విచారణలో ఉన్న ఒక సీనియర్ అధికారి చెప్పారు.యాదవ్, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆయుధాల చట్టం, ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి, ఛార్జిషీట్లు కూడా దాఖలు చేశారు. ఈడీ దాడుల్లో బయటపడిన ఆస్తుల విలువ చాలా ఎక్కువగా ఉండటంతో, ఈ కేసు మరింత తీవ్రంగా మారింది. యాదవ్ అక్రమ సంపాదన వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌ను ఈడీ అధికారులు బయటపెట్టే పనిలో ఉన్నారు.

# 8 రోజుల్లో 3 పార్టీలు...

### చివరకు పవార్ పార్టీ టిక్కెట్

**ముంబై, జనవరి 1:**మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర రాజకీయాల్లో చిత్ర విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల కోసం బీజేపీకి షాకిస్తూ శరద్ పవార్, అజిత్ పవార్ ఒక్కటి కావడం.. దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడమే లక్ష్యంగా ఓ నాయకుడు ఏకంగా 3 పార్టీలు మారారు. అయితే అది కూడా కేవలం ఎనిమిది రోజుల వ్యవధిలోనే కావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. థానే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఈ ఆసక్తికర ఉదంతం వెలుగులోకి వచ్చింది.నేరచరిత్ర కలిగిన మయూర్ షిండే అనే వ్యక్తి.. కేవలం 8 రోజుల వ్యవధిలోనే 3 రాజకీయ పార్టీల జెండాలు మార్చేశారు. డిసెంబర్ 22వ తేదీ వరకు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని షిండే శివసేన పార్టీలో ఉండేవారు. అయితే థానే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో.. డిసెంబర్ 23వ తేదీన బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర చవాన్ సమక్షంలో కమలం పార్టీలో చేరారు.సావర్కర్ నగర్ (వార్డు నంబర్ 14) నుంచి బీజేపీ తరపున తనకు టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ భంగపాటే ఎదురైంది. బీజేపీలో మయూర్ షిండేకు నిరాశ ఎదురవడంతో.. నామినేషన్ల చివరి రోజైన డిసెంబర్ 30వ తేదీన హుటాహుటిన అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎట్టకేలకు ఎన్సీపీ తరఫున ఆయనకు అభ్యర్థిత్వం ఖరారైంది.అయితే మయూర్ షిండేపై అనేక తీవ్రమైన నేరాలు ఉండటం గమనార్హం. హత్య, హత్యాయత్నం, దోపిడీ వంటి అనేక కేసులు ఉండటంతోపాటు.. గతంలో మకోకా (ఎంసీఓసీఏ) చట్టం కింద కూడా విచారణను ఎదుర్కొన్నారు. గతంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన కీలక నేత సంజయ్ రౌత్‌ను బెదిరించిన కేసులో మయూర్ షిండే అరెస్ట్ కూడా అయ్యారు. కాగా.. థానే మున్సిపల్ కార్పొరేషన్‌లోని 131 స్థానాలకు జనవరి 15వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 40 స్థానాల్లో.. షిండే శివసేన 87 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్, అజిత్ పవార్ ఎన్సీపీ స్వతంత్రంగానే బరిలోకి దిగుతున్నాయి.

# అస్త్రాలు..శస్త్రాలు..రెడీ...

- మొదటి పేజీ తరువాయి

చెందుతున్నట్లు తెలంగాణ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కారు పార్టీ లీడర్ల ఆందోళనకు సీఎం రేవంత్ రెడ్డి మాట తీరే కారణమంటున్నారు.కేసీఆర్ పేరు వింటేనే సీఎం రేవంత్ రెడ్డి ఒంటికాలిపై లేస్తున్నారు. కేసీఆర్ పేరును ప్రస్తావించి మరీ విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు సీఎం. అంశం ఏదైనా కేసీఆర్ పేరును ప్రస్తావించి తీవ్రస్థాయిలో మండిపడుతూ వస్తున్నారు రేవంత్. అయితే సీఎం అడ్డూ అదుపు లేకుండా..కేసీఆర్‌ను విమర్శిస్తే ఆయన గౌరవానికి భంగం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు కంగారు పడుతున్నారట.రేవంత్‌కు కౌంటర్ ఇచ్చేందుకు మైక్ కట్ చేయకుండా కేసీఆర్‌కు మాట్లాడే అవకాశం ఇస్తారా లేరా అన్న డౌట్ కూడా వ్యక్తం చేస్తున్నారు గులాబీ పార్టీ నేతలు. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని పదే పదే సవాల్ విసురుతున్నారని, అందుకే బాస్ సభకు వెళ్తే బావుంటుందా..వెళ్లకపోవడమే మంచిదా అన్న ఊగిసలాటలో



ఉన్నారట కారు పార్టీ లీడర్లు.అయితే కేసీఆర్ సభకు హాజరుపై పూర్తిస్థాయిలో క్లారిటీ లేదు. నందినగర్ నివాసం నుంచి సార్ ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు. దీంతో సభకు వస్తారా రారా అన్నది డౌటే. కానీ సభకు హాజరైతే మాత్రం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలని డిసైడ్ అయ్యారట గులాబీ బాస్.తనను అవమానించేలా మాట్లాడినా..అధికార పక్షం నేతలు నోరు జారినా..ఎక్కడా టెమ్ట్ కావొద్దని బీఆర్ఎస్ లీడర్లకు ఇండైరెక్ట్‌గా డైరెక్షన్స్ ఇచ్చారట. ఒకవేళ కాంగ్రెస్ నేతలు స్థాయి దిగజారి..తన పరువుకు నష్టం కలిగించేలా బిహేవ్ చేస్తే ఏం చేయాలో..తనకు తెలుసు అన్నట్లుగా నేతలతో చెప్పుకొచ్చారట కేసీఆర్.సభకు రావాలంటూ సవాల్ విసిరి..వ్యక్తిగత విమర్శలు చేశారని ఎక్స్‌పోజ్ చేసి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయాలనే వ్యూహం కూడా ఉందట. అందుకే ఈ సారి పరీక్ష మనకు కాదు..అధికార పక్షానికే అంటున్నారట గులాబీ బాస్. వాళ్ల ఓపిక..తీరిక..మనమ్ మాత్రం సబ్జెక్ట్ తోనే కొడుతాం..పాయింట్ టు పాయింట్ మాట్లాడుతాం..ఎవరేంటో ప్రజలే డిసైడ్ చేస్తారు..డోంట్ వర్రీ అంటూ లీడర్లకు దిశానిర్దేశం చేశారట కేసీఆర్. సార్ సభకు వెళ్తే చర్చలు..వాగ్వాదాలు ఎలా ఉంటాయో చూడాలి మరి.

# హైదరాబాద్ లో మరో జిల్లా..

- మొదటి పేజీ తరువాయి

సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న మూడు పోలీస్ కమిషనరేట్లు నాలుగుగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీగా మారిన నేపథ్యంలో జిల్లాల హద్దులను కూడా కమిషనరేట్ల పరిధితో అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 2027 జనగణన ప్రక్రియ ప్రారంభానికి ముందే అంటే వచ్చే ఏడాది జనవరి నాటికే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం 16 మండలాలున్న హైదరాబాద్ జిల్లా పరిధిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలు,అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజిగిరి జిల్లాలో కలపనున్నారు. ఇప్పటివరకు బండ్లగూడ, బహదూర్‌పుర వరకే ఉన్న జిల్లా హద్దులు, ఇకపై శంషాబాద్, రాజేంద్రనగర్ మండలాల వరకు విస్తరించనున్నాయి. అయితే ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంతవరకు ఉంటుందో, అంతవరకే హైదరాబాద్ జిల్లా కిందికి వస్తుంది.మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధికి సమానంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హద్దులను ఖరారు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో విలీనం కానున్నాయి. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా ఈ జిల్లా పరిధిలోకి వస్తాయి. అయితే, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం జీహెచ్ఎంసీ పరిధికి బయట ఉండటంతో దీనిపై నిర?యం ఇంకా పెండింగ్‌లో ఉంది.విస్తారమైన భూభాగం, ఐటీ కారిడార్, పరిశ్రమలతో కూడిన రంగారెడ్డి జిల్లాను రెండుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐటీ సంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలు ఉండే ప్రాంతం 'అర్బన్ జిల్లా'గా మారుతుంది. కొత్తగా ఏర్పడిన 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా మార్చనున్నారు. ఇందులో షాద్‌నగర్, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం వంటి మండలాలు ఉంటాయి.కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలు ఉండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు.షాద్ నగర్,



శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా 'హౌసింగ్ సెన్సస్' నిర్వహించాల్సి ఉన్నందున.. జనవరి లోపే ఈ జిల్లాల మార్పుపై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. పోలీస్ స్టేషన్ పరిధి, జిల్లా కలెక్టరేట్ పరిధి ఒకే విధంగా ఉండటం వల్ల సామాన్య ప్రజలకు, శాంతిభద్రతల నిర్వహణకు సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మెదక్ లో ఇండస్ట్రియల్ జోన్

**మెదక్, జనవరి 1:**మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడితో 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో 36 ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు 5,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు కీలక కేంద్రంగా మారుతోంది. ఇక్కడ దాదాపు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.కొండాపూర్ పారిశ్రామికవాడలో మొత్తం 64 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. వీటిలో ఇప్పటికే 36 పరిశ్రమలు తమ భవన నిర్మాణాలు, యంత్రాల అమరికను పూర్తి చేసుకున్నాయి. ఇవి కార్యకలాపాలు ప్రారంభిస్తే, స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తక్షణమే 5,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మిగిలిన 28 పరిశ్రమలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయని, అవి కూడా పూర్తయితే ఉపాధి సంఖ్య రెట్టింపు అవుతుందని పేర్కొన్నారుపరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకూడదని మంత్రి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్తును సరఫరా చేయడంలో తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కును జాతీయ రహదారితో కలిపే అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉంటేనే ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు సులభమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం చూపిస్తున్న చొరవ పట్ల కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు కె. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను త్వరగా మంజూరు చేయడం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహంగా ఉన్నామని వారు



తెలిపారు.హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, జాతీయ రహదారుల అనుసంధానం మెరుగ్గా ఉండటంతో మెదక్ జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే ఉన్న ఫార్మా, ఇంజనీరింగ్ రంగాలతో పాటు కొత్తగా వస్తున్న ఈ 64 పరిశ్రమలు జిల్లా ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ప్రభుత్వం కూడా 'సింగిల్ విండో' సిస్టమ్ ద్వారా పరిశ్రమలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండటంతో కొండాపూర్ ప్రాంతం త్వరలోనే ఒక మేజర్ ఇండస్ట్రియల్ జోన్‌గా అవతరించనుంది.

# నదిలో విషపదార్థాలు, రసాయనాలు

- మొదటి పేజీ తరువాయి

కృష్ణానది కాలుష్య నదిగా మారుతోందని తెలిపారు. దీనిపై అధికారులు దృష్టి సారించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవల్సి ఉంటుందని పర్యావరణ ప్రేమికులతో పాటు స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.రెండు తెలుగు రాష్ట్రాలకు సాగునీరు తాగునీరు అందిస్తున్న కృష్ణమ్మ నీటిని కలుషితం చేయడం అత్యంత విషాదకరం. సూర్యాపేట జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన



రెండో యాదగిరిగుట్టగా పేరుపొందిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళుతున్నారు అని స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్ సార్ కఠిన చర్యలు తీసుకుని కృష్ణమ్మ నీటిని యధావిదంగా ఉండే విధంగా చూడాలని స్వామి వారి భక్తులుగా వేడుకుంటున్నాము.

# ఇదీ హైదరాబాద్ అంటే.. సీపీ సజ్జనార్ ఆసక్తికర పోస్ట్

**హైదరాబాద్, జనవరి 1:** 2026 నూతన సంవత్సరానికి అందరూ ఎంతో గ్రాండ్‌గా స్వాగతం పలికారు. న్యూఇయర్ సెలబ్రేషన్ సందర?ంగా పోలీసులు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందుస్తుగానే ప్రజలను అలెర్ట్ చేశారు. దీంతో గత రాత్రి న్యూఇయర్ సెలబ్రేషన్స్ ఎలాంటి గొడవలు, ప్రమాదాలు



లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. దీనిపై సీపీ సజ్జనార్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. హైదరాబాద్‌కు ధన్యవాదాలు చెబుతూ.. ప్రమాదాల్లేని నూతన సంవత్సరం అంటూ పోస్ట్ చేశారు. న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించిన ప్రజలకు సీపీ అభినందనలు తెలియజేశారు.

**సజ్జనార్ ట్వీట్..**

'హైదరాబాద్‌కు ధన్యవాదాలు ప్రమాదాల్లేని నూతన సంవత్సరం! నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అనర్థాలు చోటు చేసుకోలేదు. నగరమంతటా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠినమైన తనిఖీలు. పోలీసుల కట్టుదిట్టమైన అమలు చర్యలు ఫలితమిచ్చాయి. ప్రజల్లో అవగాహన పెరగడం వల్లే ఈ విజయం. పౌరుల బాధ్యతాయుతమైన ప్రవర్తనకు అభినందనలు. మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రజలు స్వఛ?దంగా సహకారం. హైదరాబాద్ మరోసారి సురక్షిత నగరమని నిరూపించింది. ప్రమాదాల్లేని వేడుకలు సాధ్యమేనని నగరం చూపించింది. పోలీస్ శాఖ %--% ప్రజల సమన్వయానికి ఇదే ఉత్తమ ఉదాహరణ. హైదరాబాద్‌ను మరింత సురక్షితమైన, గ్లోబల్ సిటీగా మార్చేందుకు కలిసి ముందుకు సాగుదాం. హైదరాబాద్ నేర్పింది ఒక్కటే. సెలబ్రేషన్ ఉండొచ్చు%ా% కానీ రిస్క్ లేకుండా!' అంటూ సీపీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# హామీల అమల కోసం కసరత్తు...

- మొదటి పేజీ తరువాయి



ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, వారికి దూరమవ్వాలన్నా ఈ 2026 మాత్రం కీలకం అని చెప్పాలి. ఇప్పటి వరకూ అయితే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల పెద్దగా వ్యతిరేకత లేదు. లోపల ఉన్న ప్పటికీ నేతలు బయటపడటం లేదు. అయితే 2026 పార్టీ పరంగా కూడా రేవంత్ రెడ్డి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి.మరొకవైపు సంక్షేమ పథకాలను వివిధ కారణాలతో అందరికీ అందించలేకపోతున్నారు. గతంలో మాదిరిగా అవినీతి ఆరోపణలు పెద్దగా వినిపించకపోయినప్పటికీ పాలనలో అసంత ృప్తి మాత్రం స్పష్టంగా కనపడుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరొకవైపు సెంటిమెంట్ తో ప్రత్యర్థులు ఎన్నికల బరిలోకి దిగే అవకాశముంది. ఈసారి బీసీల ఓటు బ్యాంకు ఏ పార్టీ గెలుపునకు అయినా కీలకంగా మారనుండటంతో 2026లో రేవంత్ సర్కార్ తీసుకునే ప్రతి నిర?యమూ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించక మానదు. అలాగే ఎన్నికల సందర?గా ఇచ్చిన హామీల్లో మిగిలిపోయిన వాటిని కూడా ఈ ఏడాది అమలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే పార్టీకి నష్టం చేకూరే అవకాశముంటుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద రేవంత్ సర్కార్ కు ఈ ఏడాది అనుకూలంగా ఉంటుందా? ప్రతికూలత పెరుగుతుందా? అన్నది తేలనుంది.

# మున్సిపల్స్ సందడి...

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించనున్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవడం, అధికారులు కసరత్తు ప్రారంభించ డంతో ఆశావాహులు సైతం తమ ప్రయత్నా లు షురూ చేశారు. రిజర్వేషన్లపై ఇంకా ఎ లాంటి స్పష్టత రానప్పటికీ, త్వరలో నోటిఫికేషన్ వచ్చే అవకాశ ముండటంతో పోటీకి సై అంటున్నవారు అంతర్గతంగా ప్రచారం మొదలు పెట్టారు. ఇందుకు సోషల్ మీడియాను ప్రధాన అస్త్రంగా వాడుకుంటున్నా రు. రాజకీయ పార్టీల గుర్తుల ఆధారంగా జరిగే ఎన్నికలు కావడంతో తమ పార్టీల ప్రా ధాన్యతను చాటేలా సోషల్ మీడియా ప్రచా ర పర్వం మొదలెట్టారు. ఓటర్లను ఆకర్షించేలా పోస్టులు పెడుతున్నారు. అధికార కాం గ్రెస్, విపక్ష బీఆర్ఎస్ తమతమ ప్రభు త్వా లు చేసిన, చేస్తున్న అభివ ృద్ధి పనులను వివరించేలా పోస్టుల్లో పొందుపరుస్తున్నారు. నో టి ఫికేషన్ విడుదలైతే రాజకీయం మరింత వేడెక్కనుంది. అయితే ఎన్నికల నిర్వహణకు సమయం ఎక్కువగా లేకపోవడంతో వార్డు ల పునర్విభజన జరిగే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు.

# కొత్త ఏడాది విషాద ఘటనలు

- మొదటి పేజీ తరువాయి

లోపం కారణంగా యువకుడు మృతి చెందాడు. అయితే దీన్ని పట్టించుకోకుండా ఈవెంట్ నిర్వాహకులు సెలబ్రేషన్స్‌లో మునిగిపోయారు. ఈవెంట్ వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్లాలని చూసినా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈవెంట్ కోసం వెయ్యి నుంచి పాతిక వందల వరకు వసూలు చేసిన నిర్వాహకులు భద్రతను గాలికి



వదిలేశారని మృతుడి బంధువులు ఆరోపించారు.జగద్గిరిగుట్టలో బిర్యానీ విషాదం మేడ్చల్ జిల్లా జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీ నగర్‌లో స్నేహితులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న విందు ప్రాణాంతకంగా మారింది. 31వ తేదీ రాత్రి మద్యం సేవించి, బిర్యానీ తిన్న మొత్తం 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాండు అనే 53ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వేడుకల వేళ ఆహార నాణ్యత, మద్యంలో కల్తీ జరిగే అవకాశం ఉన్నందున ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అంతర్వేది బీచ్‌లో విషాదం కోస్తాంధ్రలో వేడుల కోసం యువతకు సముద్రం మృత్యు పాశమైంది. కాకినాడకు చెందిన ముగ్గురు యువకులు అంతర్వేది బీచ్‌కు తమ థార్ కారులో వెళ్లారు. రాత్రి 1 గంటల తర్వాత బీచ్‌లో డ్రైవ్ చేస్తుండగా అన్నా చెల్లెళ్ల గట్టు వద్ద మలుపును గమనించక పోవడంతో కారు నేరుగా సముద్రంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు చాకచక్యంగా కారు నుంచి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. మరో యువకుడు కారుతో సహా సముద్రంలో మునిగిపోయాడు.జగ్గయ్యపేటలో కేక్ కటింగ్ వివాదం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వేడుకల ఉత్సాహం హింసకు దారి తీసింది. తొర్రగుంటపాలెం రోడ్డుపై కొందరు యువకులు నడిరోడ్డుపై కేక్ కట్ చేయడానికి ప్రయత్నించారు. అదే సమయంలో కారులో వచ్చిన యువకులు వారితో ఘర్షణ పడ్డారు. ఈ వివాదం ముదిరింది. కారులో ఉన్న యువకులపై దాడి చేశారు. తీవ్ర గాయాలతో వారంతా ఆసుపత్రిలో చేరారు.

# కేంద్ర, రాష్ట్రం దాడులు చేస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. కేంద్రంతో, సమైక్యవాదులతో కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించామని అన్నారుకేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బలంగా గళమెత్తారనికేటీఆర్ అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, తాత్కాలికమని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా శాశ్వతమని అన్నారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆట అయితే, బీఆర్ఎస్‌కు సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని అన్నారు.కేంద్రం, రాష్ట్రం కలిసి, రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల దీవెన, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదని కేటీఆర్ అన్నారు. 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని, ఆ దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పాకిస్తాన్ కు వ్యతిరేకంగా భారత్ బిగ్ స్కెచ్

**న్యూఢిల్లీ, జనవరి 1:**భారత్ ఒమాన్ మధ్య వాణిజ్య, సాంస్క ృతిక సంబంధాలు చరిత్రలో లోతుగా పాతుకుపోయాయి. చత్రపతి శివాజీ నుంచి గ్రాండ్ ముఫ్తీ వరకు సత్సంబంధాలు, మస్కట్‌లో భారతీయ వ్యాపారుల స్థిరపడడం ఈ బంధాల చిహ్నాలు. ఇటీవల డిసెంబర్ 29న ప్రారంభమైన కౌండిన్య షిప్ యాత్ర ప్రాచీన నావికా మార్గాలను పునరుద్ధరించి ఈ వారసత్వాన్ని గుర్తు చేసింది.ఇదిలా ఉంటే ప్రధాని మోదీ ఇటీవల ఒమాన్‌లో పర్యటించారు. భారత ఎగుమతులపై సుంకాలు లేకుండా ఒప్పందం చేసుకున్నారు. ఇంధన రంగం, పర్యాటకం, ప్రబల సాంకేతికతలపై 4 బిలియన్ డాలర్ల ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలు రెండు దేశాల మధ్య వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తూ భారత ఆర్థిక ప్రభావాన్ని పెంచుతాయి.ఒమాన్ సుల్తాన్ అనుమతితో డుకం ఎయిర్‌బేస్, దకం పోర్టులో భారత నౌకాదళానికి ప్రవేశం లభించింది. హిందూ మహాసముద్రంలోకి అఫ్ ఆర్మోజ్ జలసంధి సమీపంలో ఉన్న ఈ స్థావరం యుద్ధనౌకల రిపేర్లు, ఇంధన పునరునామి అవకాశాలను అందిస్తుంది. పడవల రాకపోకలపై నిఘా పెట్టే సామర్థ్యం భారత్‌కు కీలక ప్రయోజనం.చిబూటీలోని భారత స్థావరంతోపాటు డుకం ఆధారం చైనా, అమెరికా నౌకలపై పరిశీలన అవకాశాన్ని కల్పిస్తుంది. పాకిస్తాన్ గ్వాదర్ పోర్టు, ఇరాన్ చాబహార్ పోర్టులకు సమీపంలో ఉండటం వల్ల అచేబియా జలాల్లో శత్రు కదలికలు గమనించవచ్చు. డుకం%--%చాబహార్ సమీకరణం ప్రాంతీయ ఆధిపత్యానికి బలమైన స్థాపన.ఒమాన్‌తో భారత్ సైనిక వ్యాసాలు ఏటా జరుగుతాయి. 'నసీముల్ బహార్' పేరిట నౌకా దళాలు, ఈస్టర్న్ బ్రిడ్జి వద్ద వాయుసేనలు, భూసైన్యాల మధ్య శిక్షణలు ప్రాంతీయ భద్రతకు బలం చేకూరుస్తాయి.

# ఆ బిల్లులు వెంటనే విడుదల చేయాలి...

**: ఎంపీ రఘునందన్**



**సిద్దిపేట, జనవరి1 :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. ఇవాళ(గురువారం) అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ప్లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు ఎంపీ రఘునందన్ రావు. మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశించారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు – మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

## న్యూఇయర్ వేళ.. అధికారులు వినూత్న కార్యక్రమం




**వరంగల్, జనవరి1 :** నూతన సంవత్సర వేడుకలను హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఒకరికొకరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం అవినీతి నిర్మూలన కోసం జ్వాలా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన వినూత్న కార్యక్రమంలో అధికారులు పాలుపంచుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాధికారులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో అవినీతికి వ్యతిరేకంగా ప్రభుత్వాధికారుల సంతకాలు సేకరించారు. అవినీతికి వ్యతిరేకంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహశబరీశ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం సరిపడా వేతనం ఇస్తోందని తెలిపారు. అధికారులు మంచి జీతంతో జీవితం గడపాలని సూచించారు. అవినీతిని ప్రోత్సహించొద్దని కలెక్టర్ స్నేహ శబరీశ్ కోరారు.

**అవినీతి అంతం కోసం కలిసి రావాలి: సుంకరి ప్రశాంత్**

దేశాభివృద్ధికి ప్రథమ శత్రువు ప్రభుత్వాధికారుల అవినీతినేనని జ్వాలా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ప్రశాంత్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అవినీతి పెరుగుతునే ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు, అధికారులు, ప్రభుత్వం అవినీతి అంతం కోసం కలిసిరావాలని ప్రశాంత్ పిలుపునిచ్చారు.

## అతి త్వరలో ప్రారంభం కానున్న తొలి స్లీపర్ ట్రైన్..

**రూటు, టికెట్ ధరల వివరాలివే..**



ఎంతగానో ఎదురుచూస్తున్న తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ సర్వీస్ అతి త్వరలో ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వచ్చేసింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష?వ్ తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. గువహటి – కోల్‌కతాల మధ్య వందే భారత్ స్లీపర్ ట్రైన్ నడుస్తుందని అన్నారు. నిన్న(బుధవారం) 180 కిలోమీటర్ల స్పీడుతో వందే భారత్ స్లీపర్ ట్రైన్ పరీక్ష విజయవంతం అయిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్‌ను ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభ తేదీ గురించి రెండు మూడు రోజుల్లో అప్‌డేట్ ఇస్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌరా, అస్సాంలోని గువహటిల మధ్య నడిచే ఈ వందే భారత్ స్లీపర్ ట్రైన్ టికెట్ ధరలు విమాన టికెట్లకంటే చాలా తక్కువగా ఉంటాయని అన్నారు. వందే భారత్ స్లీపర్ ట్రైన్ టికెట్ ధరల విషయానికి వస్తే.. నాన్ ఏసీ టికెట్ ధర 2,300 రూపాయలు ఉంటుంది. అందులోనే ఆహారం కూడా అందిస్తారు. సెకండ్ ఏసీ టికెట్ ధర 3000 రూపాయలు ఉంటుంది. ఫస్ట్ ఏసీ టికెట్ ధర 3,600 రూపాయలు ఉంటుంది. అదే విమానంలో అయితే హౌరా ఎయిర్ ట్రావెల్స్ ధర 6 వేల రూపాయల నుంచి 8 వేల రూపాయల వరకు ఉంటుంది.

**వందే భారత్ స్లీపర్ ట్రైన్‌లో ఉండే సేఫ్టీ ఫీచర్స్..**

- కవచ్ సేఫ్టీ సిస్టమ్.
- క్రాష్ వర్తీ సెమీ పర్మినంట్ కప్లర్స్.
- రీజనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీ.
- కోచ్‌ల మధ్య ఫైర్ బ్యారియర్ డోర్స్.
- ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ సిస్టమ్స్.
- ఎరోసల్ బేస్డ్ ఫైర్ డిటెక్షన్ సిస్టమ్.

వీటితో పాటు అత్యాధునికమైన టాయిలెట్లు, సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ డోర్స్, డిజిటల్ ప్యాసెంజర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఈ ట్రైన్‌లో ఉంటాయి.

# తేలని పంచాయితీ...

**హైదరాబాద్, జనవరి 1:** గ్రేటర్ రూపు మారింది. ఔటర్ వరకు విస్తరించింది. 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనంతో%ా%మహానగర విస్తీర?ం పెద్దగా అయిపోయింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిపోతుంది. అయితే విలీనం తర్వాత గ్రేటర్‌ను మూడు ముక్కలు చేస్తారన్న టాక్ నడిచింది. కానీ గతంలో 150 వార్డులు ఉంటే..ఇప్పుడు 3 వందల వార్డులకు పెంచి ఆ చర్చను వెనక్కి నెట్టింది సర్కార్.డీలిమిటేషన్‌పై పొలిటికల్ పార్టీలు కస్సుబుస్సుమంటుండగానే..జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు అంటూ పోస్టింగ్‌లు ఇచ్చేసింది. అధికారులు కూడా ఎవరికి వారు పైరవీలు, లాబీయింగ్‌లు చేసి కోరుకున్న చోట పోస్టింగ్ తెచ్చుకున్నారు. అయినా విషయంలో ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టత రావడం లేదు. గ్రేటర్ మొత్తాన్ని ఒకే మున్సిపల్ కార్పొరేషన్ కింద ఉంచుతారా లేక వంద వార్డులకు ఒక కార్పొరేషన్ కింద మూడు ముక్కలు చేస్తారా అన్నది ఇప్పటికీ డౌట్‌గానే ఉంది.విలీనం, విభజనపై గందరగోళం నడుస్తూ ఉండగానే..పోస్టింగులు, ఆఫీసులు..అంటూ అన్నీ చక్కబెట్టే ప్రయత్నం చేస్తోంది రేవంత్ సర్కార్. విలీనం, వార్డుల విభజన లెక్కేంటనేదానిపై విపక్ష పార్టీలకు క్లారిటీ వచ్చేలోపే సర్కార్ డెసిషన్స్ షాకింగ్ మారాయి. కలెక్టర్లు, వివిధ శాఖలకు బాస్‌లుగా పనిచేసిన అధికారులను కమిషనర్ కింద పోస్టింగ్ వేశారు. కొంతమందిని పూర్తిగా డిప్యూటీ కమిషనర్ పోస్ట్ నుంచి తొలగించి జాయింట్ కమిషనర్లుగా నియమించి




చర్చకు దారితీశారు బల్దియా బాస్.ఈ పోస్టింగ్‌లల్లో అవినీతి ఆరోపణలు వస్తున్నాయ్. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోగా..అదే హోదాలో కంటిన్యూ చేయడం విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇలా సర్కిల్స్, వార్డులు, జోనల్స్..అధికారుల పరిధిలు ఎన్నో సమస్యలున్నా..సర్కార్ మాత్రం స్పీడ్‌గా డెసిషన్స్ తీసుకోవడం వెనక ప్లానేంటన్నది హాట్ టాపిక్ అవుతోంది. గ్రేటర్‌లో విలీనం, విభజన విషయంలో ఇప్పటికీ చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని..అవేమి పట్టించుకోకుండా సర్కార్ ముందుకెళ్తుందని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అయినా ఐ డోంట్ కేర్ అంటున్నారు సీఎం రేవంత్. అయితేవిషయంలో రేవంత్ దూకుడు నిర?యాల వెనక పెద్ద స్కెచ్చే ఉందంటున్నారు.ఫిబ్రవరిలో పాలక వర్గం గడువు ముగుస్తుంది. దీంతో జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు పెట్టి గ్రేటర్‌లో పాగా వేయాలని రేవంత్ ప్లాన్ అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందు. ఎలక్షన్స్ పెట్టి తీరాలని భావిస్తున్నారట. జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలంటే అంతా లోపే మొత్తం సెట్ చేయాలని డిసైడ్ అయ్యారట.అందుకే విపక్షాలు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా..లాస్ట్‌కు కొందరు కోర్టుకు వెళ్లినా అన్ని అడ్డంకులను దాటి వార్డుల విభజన..సర్కిల్స్, జోన్ల వారీగా అధికారులకు పోస్టింగ్ వంటి కీలక డెసిషన్స్ తీసుకున్నారని అంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా ఓ క్లారిటీకి వచ్చారట. బీసీ కోటా అంశం కోర్టులో ఉండటంతో చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి..పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారట.జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ పెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. మార్చిలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ఉండటంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని భావిస్తున్నారట. గ్రేటర్‌పై రేవంత్ వ్యూహం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# భారీగా పెరిగిన కమర్షియల్ గ్యాస్

**హైదరాబాద్, జనవరి 1:**కొత్త సంవత్సరం ప్రారంభంతోనే సామాన్యులకు ధరల పెరుగుదల రూపంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నూతన సంవత్సరంలో మొదటి రోజే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచాయి. జనవరి 1, 2026 నుంచి దేశవ్యాప్తంగా 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలు రూ. 111 వరకు పెరిగాయి.హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైతో సహా అన్ని ప్రధాన నగరాల్లో కొత్త ధరలు అమలులోకి వచ్చాయి. అయితే, 14 కిలోల గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ప్రస్తుతం ఎటువంటి మార్పు లేకపోవడం ఊరటనిచ్చే అంశం.ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు జనవరి 1, 2026 నుంచి కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల కొత్త రేట్లను అమలులోకి తెచ్చాయి. ఈ ధరల పెరుగుదల నేరుగా హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారులపై ప్రభావం చూపనుంది.హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైలలో ఎంత పెరిగాయి! కొత్త రేట్ల ప్రకారం, రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ఇప్పుడు రూ. 1580.50కి బదులుగా రూ. 1691.50కి లభిస్తుంది. కోల్‌కతాలో దీని ధర రూ. 1684 నుంచి రూ. 1795కి పెరిగింది. ముంబైలో గతంలో రూ. 1531.50కి లభించిన సిలిండర్ ఇప్పుడు రూ. 1642.50కి చేరింది. చెన్నైలో దీని ధర రూ. 1739.50 నుంచి రూ. 1849.50కి పెంచబడింది.



హైదరాబాద్‌లో దీని ధర రూ. 1,912.50కి పెరిగింది. గతంలో డిసెంబర్ 1, 2025న కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలలో కోత విధించారు. ఆ సమయంలో ఢిల్లీ, కోల్‌కతాలో రూ. 10, ముంబై, చెన్నైలలో రూ. 11 వరకు ఉపశమనం కల్పించారు.అంతేకాకుండా, నవంబర్ 2025 మొదటి తేదీన కూడా 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలను తగ్గించారు. అప్పుడు ఢిల్లీలో ధర రూ. 1595.50 నుంచి రూ. 1590కి, కోల్‌కతాలో రూ. 1700.50 నుంచి రూ. 1694కి, ముంబైలో రూ. 1547 నుంచి రూ. 1542కి, చెన్నైలో రూ. 1754.50 నుంచి రూ. 1750కి తగ్గించారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలలో నిరంతరం మార్పులు జరుగుతుండగా, గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలు చాలా కాలంగా స్థిరంగా ఉన్నాయి. 14 కిలోల గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరలు ఏప్రిల్ 2025 స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ హైదరాబాద్‌లో రూ.905, ఢిల్లీలో రూ. 853, కోల్‌కతాలో రూ. 879, ముంబైలో రూ. 852, చెన్నైలో రూ. 868కి లభిస్తోంది. నూతన సంవత్సర ప్రారంభంలో కమర్షియల్ సిలిండర్ల ధరలు పెరగడంతో ఆహార పదార్థాలు, ఇతర సేవల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప.. రెండేళ్లలో తిరోగమనం వైపు రాష్ట్రం : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 1 :** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు.

**ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరు..**

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు.జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి "ఇది నా జెండా"అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు %--% 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్



యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు.

**తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం మాత్రం శాశ్వతం..**

2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు–ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు..



**హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేళా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ.5,102 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ.750 కోట్ల వరకు అమ్మకాలు జరగడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి. ఇందుకు గల కారణాలను ఎక్సైజ్ వివరించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌తో పాటు సర్పంచ్ ఎన్నికలు రావడం మద్యం అమ్మకాలపై గణనీయమైన ప్రభావం చూపినట్లు పేర్కొన్నారు. ఈ భారీ ఆదాయానికి మరో ప్రధాన కారణంగా కొత్త మద్యం పాలసీని అధికారులు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర ఆబ్కారీ శాఖకు భారీ ఆదాయం సమకూరిన.. ఇలాంటి పద్ధతుల్లో రావడం ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇది సమాజంలో అశాంతికి దారి తీసే అవకాశాలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

**హైదరాబాద్:**నూతన సంవత్సర వేడుకలు హైదరాబాద్‌లో విషాదంగా మారాయి. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో న్యూ ఇయర్ సందర్భంగా గత రాత్రి 17 మంది కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి, బిర్యానీ తిన్న అనంతరం వారు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. వారిలో పాండు (53) పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మరో 15 మంది అపస్మారక స్థితికి చేరుకోవడంతో వారిని తక్షణమే నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# షాద్ నగర్ లో ఘనంగా...
# నూతన సర్పంచుల సత్కార సభ

## హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు

## షాద్ నగర్ లో కొత్త సర్పంచులతో గ్రామాలను అభివృద్ధి తో తీర్చిదిద్దుదాం

## సత్కార సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 1 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్ లో ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు సత్కార సభను కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ సహకారంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సన్మాన సభను భారీ ఎత్తున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అభివృద్ధి చేస్తారని నమ్మి పదేళ్లపాటు అధికారం చేతికి ఇస్తే బీఆర్ఎస్ నాయకులు చిప్ప చేతికిచ్చారని ఆయన ధ్వజమెత్తారు బీఆర్ఎస్ హయాంలో గ్రామాల అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా గ్రామ అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు కాంగ్రెస్ హయాంలో మాత్రం అలాంటి పరిస్థితి ఉండదని చిత్తశుద్ధితో గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు ఎన్నికలు పూర్తయ్యాయి ఇక ఎవరితోనూ గొడవలు వద్దు పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా అందరు సర్పంచులు కలిసికట్టుగా తమ పల్లెలను తీర్చిదిద్దేలా కృషి చేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు సర్పంచ్ గా గెలిచిన వ్యక్తి భవిష్యత్తులో ఎంపీటీసీ నుంచి మంత్రి పదవి దాకా ఏ పదవి నైనా సమర్థవంతంగా నిర్వహించగలుగుతాడని అన్నారు గ్రామీణ ప్రాంతాలలోనే ఉండి గ్రామ ప్రజల సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆయన సూచించారు బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేలతో సహా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, సర్పంచులు ఎవరికీ సరియైన గౌరవం దక్కలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ అందరికీ సమ ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు దౌర్జన్యానికి దిగిన కుటుంబ పాలనను ఎదిరించి ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రుణపడి ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు రెండు సంవత్సరాలుగా ఎన్నికలు లేక గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా వెనుకబడ్డాయని అన్నారు గత ప్రభుత్వం నిధులు అందజేయకపోవడం వల్ల పంచాయతీలు ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన నడుపుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు గెలిచిన సర్పంచులకు నిరంతరం అండగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు నియోజకవర్గంలోని 105 మంది సర్పంచులకు 80 మంది ఉపసర్పంచులకు, 175 మంది వార్డు సభ్యులకు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా క్యాలెండర్, ఇతర బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డికి సన్మానానిస్తున్న సమయంలో ప్రత్యేకతగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచుల గురించి అభినందించారు ఆ గ్రామాలకు ప్రభుత్వ తరపున పూర్తి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమానికి సహకరించిన కేకే కృష్ణను ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా అభినందించారు నియోజకవర్గంలో చాలా చోట్ల బీఆర్ఎస్ గెలవలేదని కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు చాలా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన వినకుండా ఇద్దరు ముగ్గురు చొప్పున పోటీ చేయడం ద్వారానే ఓట్లు చీలిపోయి అవతలి పార్టీ గెలిచేందుకు అవకాశం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు లేకుంటే నూటికి నూరు శాతం ఫలితాలు నియోజకవర్గం నుంచి సాధించే వాళ్ళమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ చూసినా అధికార పార్టీ గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు రేషన్ దుకాణాల ద్వారా ఇస్తున్న సన్న బియ్యం గురించి ప్రతి చోటా చర్చ నడుస్తుందని అన్నారు అదేవిధంగా గతంలో కన్నా సర్వాంగ సుందరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు నిధులు పెద్ద ఎత్తున వచ్చి గ్రామాలన్నీ అభివృద్ధి దిశగా ముందుకు నడవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఆరుగ్యారెంటీల ద్వారా గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు యువ నేత కేకే కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, రఘునాయక్, కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, జగదీష్ అప్ప,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, గూడ విరేశ్, జంగా నర్సింహులు, హరినాథ్ రెడ్డి, చలి వెంద్రంపల్లి రాజు,మాజీ ఎంపీపీలు ఖాజా ఇద్రిస్, శివ శంకర్ గౌడ్,సీనియర్ నేతలు రఘునాయక్, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వం , మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, జాంగారి రవి, సర్పంచులు వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, కిషన్ నగర్ యాదమ్మ, లింగారెడ్డి గూడ రాజు, గుర్రం పల్లి ఈరని జంగయ్య, జాకరాం చంద్ర శేఖర్, పెంజర్ల ఎరొల్ల జగన్, చేగుర్ శ్రీశైలం, దేవుని బండ తండా శ్రీను నాయక్, అన్నారం లావణ్య , కొండాన్న గూడ అనురాధ సురేష్ గౌడ్, గంట్లవెల్లి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప రవాణా శాఖ అధికారి వాసు ఆధ్వర్యంలో
# ఘనంగా జాతీయ రోడ్డు భద్రత పోస్టర్ ఆవిష్కరణ


## హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ






**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 1 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప రవాణా శాఖ అధికారి వాసు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మానవులకి ఆరోగ్యంతో పాటు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రత కూడా అంతే ముఖ్యమని అన్నారు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రంగా ప్రయాణిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పాటించాలని సూచించారు ఈ సందర్భంగా షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు రోడ్లపై అభద్రతగా వాహనాలను నడిపే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు రోడ్డుపై ప్రయాణించేవారు ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా ప్రయాణించి తమ యొక్క గమ్య స్థలాలను సురక్షితంగా చేరాలని అన్నారు అదేవిధంగా మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే వారిపై అదే విధంగా తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు రోడ్డు యొక్క భద్రత ప్రమాణాలను పాటించకుండా ఎదుటివాళ్లను ఇబ్బందులు గురి చేస్తే పోలీసులకి ఫిర్యాదు చేయాలని వెల్లడించారు అదే విధంగా అతివేగంగా వాహనాలను నడపడం వల్ల ఎన్నో ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు గమ్యం చేరాలంటే అతివేగమే పరిష్కారం కాదని అన్నారు రోడ్డుపై భద్రత ప్రమాణాలను పాటించి సురక్షితంగా తమ యొక్క గమ్యాలను చేరుకోవాలని సూచించారు షాద్ నగర్ ఉప రవాణా శాఖ అధికారి వాసు మాట్లాడుతూ భద్రతతో కూడిన గమ్యం కుటుంబానికి సురక్షితమైనదని ఉప రవాణా శాఖ అధికారి వాసు వెల్లడించారు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా పలు సూచనలు తెలియజేశారు జాతీయ రోడ్డు భద్రతపై ఈ నెల జనవరి 1వ నుండి 31 తేది వరకు రోడ్డు భద్రత కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు ప్రయాణికులు ఇంటికి సురక్షితంగా చేరి తమయొక్క కుటుంబంతో ఆనందంగా ఉండాలనే సంకల్పంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు ఈ రోడ్డు భద్రత మహోత్సవానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్, నందిగామ సిఐ ప్రసాద్, కొత్తూరు సీఐ నరసయ్య పోలీసు సిబ్బంది ఆర్టిఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల ఓటర్ జాబితా విడుదల...



**మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి**

**నాగర్ కర్నూల్ జనవరి 1(స్కైన్యూస్)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మునిసిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాలో విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు గురువారం కార్యాలయంలో వాటిని విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ జాబితా మున్సిపల్ కార్యాలయం తో పాటు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని వాటిని పరిశీలించవచ్చని వివరించారు. ఓటర్ జాబితాలో సవరణలను చేసేందుకు సంబంధించిన వారు ఫిర్యాదులు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని వాటిని పరిశీలించి సరి చేయడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటయ్య టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ అధికారి వినోద్ తో పాటు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# అయ్యవారిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం
# ఆనందం లో గ్రామస్తులు...

## డిపో మేనేజర్ ఉషాకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి1 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోనిఅయ్యవారిపల్లి గ్రామానికి గత కొంతకాలంగా బస్సు సర్వీసు నడకపోవడం పట్ల గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఎన్నికల్లో గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్న సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి ఈ సమస్య పట్ల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో చర్చించారు గ్రామస్తులకు రాకపోకల కోసం ఆటోలను ఆశ్రయించాల్సి ఉంటుందని అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదే విధంగా బ్రిడ్జి వంతెన కారణంగా బస్సు సర్వీసు సౌకర్యం నడవడం లేదని ఈ నేపథ్యంలో బ్రిడ్జి వద్ద 50వేల రూపాయలు సొంత ఖర్చులతో రోడ్డును పునరుద్ధరించడం జరిగిందని బస్సు సౌకర్యం తిరిగి పున ప్రారంభించాలని కోరగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి డిపో మేనేజర్ ఉషాతో మాట్లాడారు అనంతరం డిపో సిబ్బంది రూట్ సర్వే నిర్వహించి బస్సు సౌకర్యం జనవరి 1న పునరుద్ధరించారు ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి ఆర్టీసీ బస్సులో తన మిత్రబృందంతో కలిసి ప్రయాణించారు ఆర్టీసీ బస్సు టికెట్ ను కొనుగోలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు మన రూట్ లో పూర్తిస్థాయిలో సంపూర్ణంగా నడవాలంటే ప్రజలు బస్సును ఆశ్రయించాలని ప్రైవేట్ ఆటోలను ఆశ్రయించవద్దని సూచించారు ఈ రూట్లో నష్టాలు వాటిల్లితే బస్సు సౌకర్యం ఉండదని సమస్య మళ్ళీ మొదటి వస్తుందని ప్రజలు తప్పకుండా బస్సు సౌకర్యాన్ని వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు ఆర్టీసీ బస్సు తోనే ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని నాణ్యమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు అడిగిన వెంటనే డిపో మేనేజర్ ఉషా స్పందించి తమకు సౌకర్యాన్ని కల్పించినందుకు వారికి గ్రామస్తుల తరపున ఆర్టీసీ సిబ్బందికి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి అండగా నిలబడతానని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయండి ...

**జిల్లా విద్యాధికారి గోవింద రాజులు**



**నారాయణపేట జనవరి 1: (స్కైన్యూస్)**నారాయణపేట జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి గోవింద రాజులు కోరారు. ఈ ప్రదర్శనలు రెండు రోజుల పాటు నారాయణపేట మండలం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలజాజాపూర్ లో నిర్వహించబడుతుందనీ తెలిపారు. మన విద్యార్థుల ఆలోచనలు, వారి చిన్న చిన్న ప్రయోగాలు, వారి కళ్లలో మెరిసే ఆశ ? ఇవన్నీ ఒకే వేదికపై కనిపించే ఈ ప్రదర్శన విద్యా రంగంలో ఒక విశేష ఘట్టంగా నిలవనుందన్నారు. విద్యార్థుల ప్రతిభను సమా జానికి చేరవేసేలా ఈ కార్యక్ర మానికి మీ మీడియా సహకా రం ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు మీరు హాజరై, కార్యక్రమ విశేషాలను ప్రజలకు చేరవేస్తూ, విద్యార్థు లను ప్రోత్సహించే ఈ ప్రయత్నానికి జర్నలిస్టులు విలువైన సహకారాన్ని అందించవలసిందిగా కోరారు. మీ సహకారంతో ఈ కార్యక్రమం మరింత విస్తృతంగా, ప్రభావవంతంగా ప్రజల్లోకి చేరుతుందని విశ్వసిస్తున్నామన్నారు.


# సతి సమేతంగా జేపి దర్గా ఫతేహా ఉత్సవాలకు హాజరైన టాలివుడ్ సినీ నటుడు అలీ

**దట్టీలు కప్పి బాబా ఆశీస్సులు తీసుకున్న అలీ**



రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇన్ముల్నర్వ గ్రామంలో మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సందర్శించే ఒక పవిత్ర పుణ్యస్థలం జహంగీర్ పీర్ దర్గా లో టాలీవుడ్ సినీ నటుడు అలీ దర్గాలో జరుగుతున్న ఫతేహ ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన దర్గాను సందర్శించారు సతీపుత్ర సమేతంగా హాజరైన ఆయన దటీలు కప్పి ముస్లిం పండితుల ఆశీస్సులను తీసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పలుమార్లు దర్గాను సందర్శించానని ఇక్కడికి వస్తే ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఆయన అన్నారు జనవరి 15వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఆలయ నిర్వాహకులు ఇక్కడ కార్యక్రమాలు అన్నింటిని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు ఈ సందర్భంగా నిర్వాహకులు సినీనటుడు అలీకి ఘన స్వాగతం పలికారు ఉత్సవాలలో పాల్గొన్న ఆయన పండితుల ఆశీస్సులు తీసుకున్నారు.

# డ్రైవింగ్ ను సామాజిక బాధ్యతగా గుర్తిస్తేనే ప్రమాదాల నివారణ...



**జోగులాంబ గద్వాల, జనవరి 1(స్కై న్యూస్):**వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ ను వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల బారినపడిన వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు ఇంటి యజమాని మరణిస్తే ఎంత ఆవేదనకు గురవుతారో ఆలోచించాలన్నారు. ఏటా అనారోగ్యాల కారణంగా మరణించే వారి సంఖ్య కన్నా రహదారి ప్రమాదాల్లో మృతి చెందే వారే ఎక్కువగా ఉంటుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రహదారి భద్రతపై చాలామందికి అవగాహన లేకపోవడం, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏటా జనవరి నెల మొత్తం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ప్రజలు రహదారి నియమాలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణాలు చేసేందుకు రోడ్డు భద్రత మాసోత్సవాలు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్టిఓ కృష్ణారెడ్డి, ఎంవీఐ రాములు, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరిపిన ఎస్పి...



**నారాయణపేట జనవరి 1: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా ఎస్పి కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ జర్నలిస్టులతో కలిసి జరుపుకున్నారు. టి యు డబ్ల్యూ జె ఎచ్143 యూనియన్ తరపున జిల్లా ఎస్పీ వినిత్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఎస్పి యికేక్ కట్ చేయించారు. విలేకరులకు కేక్ తినిపించి ఎస్పి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ వారధి నవీన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంత రాం,యూనియన్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,ఎలక్ట్రానిక్ మీడి యా అధ్యక్షుడు రాజశేఖ ర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విష్ణు వర్ధన్,ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సర్గం,అక్రిడేషన్ కమిటీ మెంబర్అంబాదాస్,సంతోష్,అర్షద్,శ్రీనివాస్,కృష్ణ,మధు,నర్సింహ,రఫీ,లక్ష్మీకాంత్,తాహిర్,నవాజ్ ,అజర్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న భక్తులు



**చింతకుంట జనవరి 1 (స్కై న్యూస్)::** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిరూపమైన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి కి గురువారం ఉమ్మడి జిల్లాల నుంచి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు తండోపతండ్లుగా కదిలి వచ్చి స్వామి పుష్కరిణిలో పవిత్ర స్నానాలు చేసి తడి గుడ్డలతో క్యూ లైన్ లో నిలిచి ఆపదమొక్కులవాడా, వడ్డీ క్రాసుల వాడ, వివిధ పేర్లతో గోవింద నామ స్వర? చేస్తూ వివిధ ఆలయాలను దర్శించుకుని అనంతరం కాంచన గృహాల్లో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామికి ప్రత్యేక మొక్కలు చెల్లించుకుంటున్నారు. అనంతరం కొండ దిగువ భాగంలో స్వామికి ధూప దీప నైవేద్యములు సమర్పించి పిల్లాపాపలను చల్లంగా చూడాలని రాజకీయ నాయకులకు మంచి జ్ఞానం ఇచ్చి మంచి పరిపాలన చేయాలని మొక్కుతున్నట్లు భక్తులు తెలుపుతున్నారు.

## లియో డిస్ట్రిక్ట్ 320o ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం...




**హైదరాబాద్: (స్కై న్యూస్ )జనవరి 1** లియో డిస్ట్రిక్ట్ 320o ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద దుప్పట్లు మరియు ఆహారం పంపిణీ చేశారు.సమాజ సేవ పట్ల లియో క్లబ్ సభ్యుల్లో ఉన్న బాధ్యతాభావం ఈ కార్యక్రమం ద్వారా మరోసారి వెల్లడైందని నిర్వాహకులు తెలిపారు. లియోలు, లయన్స్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యమక్రమానికి పూర్తిగా సహకరించిన లయన్ సురేష్ జగ్నాని గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా లియో ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సేవా భావనను మరింత బలోపేతం చేయనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లియో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ కృష్ణవేణి, లయన్ దిలీప్ కులకర్ణే, లియో డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శర్వాణి శ్రియ , లియో డిస్ట్రిక్ట్ ట్రెజరర్ గట్టు శశి కుమార్, లియో హర్షిత్ లియో భరత్ పాల్గొన్నారు

## ముగిసిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమము



**కొత్తగూడెం జనవరి 1 (స్కై న్యూస్ ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తయినట్లుగా డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్ తెలిపారు ,గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటి ఇంటి సర్వే కార్యక్రమంలో1436 టీమ్లు పాల్గొని 247693 ఇండ్లను సందర్శించి ,8,89,635 మంది వ్యక్తులను, జిల్లాలో ప్రతి ఇంటిలోని వ్యక్తులను క్షుణ?ంగా పరీశీలించి 1708 మంది కుష' అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలియజేశారు, ఇప్పటివరకు వచ్చినటువంటి అనుమానిత కేసులలో నలుగురిని కుష్టు వ్యాధిగ్రస్తులు గా నిర్ధారించి మందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.సమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర?ంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి తిమ్మిరిగా గిచ్చిన నొప్పి లేకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు.వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును మరియు అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.సమాజంలో ఇంకాకుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలలాలు ఉన్నాయి కాబట్టి ,వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జనవరి 1 (స్కై న్యూస్ ):**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టీఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం...

### మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట జనవరి 1: (స్కైన్యూస్)** ఉపాధ్యాయులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవు తాయని రాష్ట్ర పశు సంవ ర్ధక, డైరీ,మత్స్య,క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు.గురువారం పి ఆర్ టి యు టీఎస్ నారాయణ పేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలోని మంత్రి కార్యాలయంలో 2026 నూతన సంవత్సర టేబుల్, వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా కూడా వారే ఉండడం వారు మన జిల్లా పరిషత్ పాఠశా లలో చదువుకోవడం వలన మన ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు,బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల వారికి పూర్తి అవగాహన ఉందని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సంఘా ల నాయకులతో పీఆర్టియు టి ఎస్ టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డితో మాట్లా డుతున్నారని అన్నారు. త్వరలోనే 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మిన హాయింపు కోసము రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా 2003 డీఎస్సీ ద్వారానియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తించేలా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని



అన్నారు.అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు త్వరలోనే వచ్చేలా, అందరు సంతృప్తి చెందేలా మంచి ఫిట్మెంట్తో పీఆర్సి వచ్చేలా తన వంతు గా ఉపాధ్యాయుల పక్షాన రాష్ట్ర మంత్రివర్గ సమావే శంలో చర్చకు వచ్చేలా ప్రయ త్నం చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల మీద ఎలాంటి స్వప్రయోజనాలు లేకుండా ఉపాధ్యాయుల కోసం పనిచేసే అతి పెద్ద ఏకైక ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టి యు టి ఎస్ సంఘమని అందుకే పి ఆర్ టి యు సంఘం అంటే తమకు ప్రత్యేక అభిమానమని అన్నారు. నారాయణపేట జిల్లాలో విద్యాభివృద్ధికి పీఆర్టియు సంఘము తో కలిసి పనిచే యడానికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వము పైలెట్ గా మండలానికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ని ప్రవేశపెట్టబోతుందన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మంత్రితో అన్ని విషయాలు చర్చిస్తూ దయచేసి ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తినకుండా పీఆర్సి, డీఏలు పెండింగ్ బిల్లు లు వెంటనే వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా శాఖ మంత్రికి శు భాకాంక్షలు తెలిపి మొక్క మెమెంటో అందచే శారు. మంత్రి ఉపాధ్యాయ బృందం కు శుభాకాంక్షలు తెలిపి జిల్లా శాఖ ను సన్మా నం చేశారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మండల శాఖ అధ్య క్షులు గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బాబు, నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి,మాగనూరు మండల అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఉట్కూరు మండల అధ్య క్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి అజయ్,మరికల్ మండలం ప్రధాన కార్యదర్శి ముస్తఫా, ధన్వాడ మండలం ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మణ్, నర్వ మండలంఅధ్యక్షులు వెంకటేష్,మక్తల్ మండలం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర జిల్లా బాధ్యులు నర్సింహా రెడ్డి, విధుర్ కుమార్,సనత్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, గాయత్రి రమేష్, బాలు రాజు,అనిల్ కుమార్, శివరాజ్, రహీం, వెంకట్ రెడ్డి, మారుతి,, రామ్ కిరణ్, ప్రశాం త్ కుమార్, వరుణ్, వెంకట య్య, కుర్మయ్య,గురురాజా , అనిత, శ్వేత, రజని, చంద్రకళ, గీత, అశోక్ కుమా ర్, ఆనంద్, తిమ్మప్ప, తీర్థాల రావు, శ్రీనువాసు నాయక్,, చంద్రశేఖర్, రాజశేఖర్, ఆర్ కే. అశోక్, కే. అశోక్, ఆంజనే యులు, నాగరాజు,రఘు వర్ధ గౌడ్, తదితరులు పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ వినీత్...

**నారాయణపేట జనవరి 1:( స్కైన్యూస్)**నూతన సంవత్సరం–2026 సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి నూతన సంవత్సరం వేడుకలను కేకు కోసి ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజ లకు, ప్రజా ప్రతినిధులు, అధి కారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లా డుతూ నారాయణ పేట పోలీసుశాఖలో ఎన్నో అను భవాలతో అనుభూతులతో తీపి, చేదు గుర్తులతో 202 5వ సంవత్సరం గడిచిపో యిందన్నారు. ఈ సంవత్స రం అనేది కేవలం తేదీ లో మార్పు మాత్రమే కాదు. అది ఎన్నో అనుభవాలను అను భూతులతో కూడిన జ్ఞాపకం అన్నారు. జిల్లా పోలీసు నూతన సంవత్సర వేల కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహా ర్నిశలు కృషి చేయాలని సూచించారు. తద్వారా తెలం గాణ పోలీస్ కు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.గత సంవత్సరం జరిగిన




అనుభ వాలను నెమరు వేసుకుంటూ అందులో పాఠాలు నేర్చుకుని, పనితీరు మెరుగుపరచుకుని అద్భుతమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గత సంవత్సరం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినందుకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందిం చారు. జిల్లా పోలీసు వైవిధ్య ఫలితమైన విధానాలను అనుసరిస్తూ నేరాలను నియంత్రించడంలో సునిశి తమైన దృష్టి పనితీరుతో ప్రజల మన్ననలను అందుకో వాలని అన్నారు. గత సంవ త్సరం చాలా వరకు నేరాలు తగ్గాయని నేరస్తులకు శిక్ష పడడం జిల్లా నుండి మంచి రిజల్ట్ వచ్చినాయని అందు కు బాగా పనిచేసిన పోలీస్ అధికారులను ఎస్పీ అభినం దించారు. రోజురోజుకు పోలీసు శాఖలో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందు బాటులోకి వస్తున్నాయి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ముందుండే పోలీస్ శాఖ ఈ సంవత్సరం కూడా మరిన్ని శక్తి సామర్థ్యాలను మెరుగు పరుచుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నా నని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, సైదులు,ఆర్ ఐ లు నరసిం హ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు, డి పి ఓ సూపర్డంట్ శంకర్ లాల్, స్టాఫ్, ఐ స్టాఫ్, డి సి ఆర్ బీ స్టాఫ్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, ఐటీ కోర్ టీమ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**సింగరేణి జనవరి 1 (స్కై న్యూస్ ):**కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయం ఆవరణలో గురువారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు విచ్చేసి కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిఎంగారు మాట్లాడుతూ, కార్మికులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఏరియాకు ఉద్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు రక్షణతో పూర్తి చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలలో రక్షణతో చేయుటకు సహకారాన్ని అందిస్తున్న అధికారులకు, ఉద్యోగులకు కార్మికుల సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు.ఈ సంవత్సరం యువ రక్తంతో నిండిన సింగరేణి చూస్తున్నానని, ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పకుండా సాధించగలమని అన్నారు.సింగరేణి సంస్థ ప్రతి ఒక్క ఉద్యోగ సంక్షేమానికి ఆరోగ్యానికి ఎన్నో లక్షలు ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడడం లేదు అని తెలియజేసినారు. ప్రతి ఒక్క ఉద్యోగి వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహించి తగిన జాగ్రత్తలు వహించాలని తెలియజేసినారు. క్రీట్మెంట్ విషయంలో సింగరేణి కల్పించే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేసినారు. ఉద్యోగస్తుడు ఆరోగ్యంగా ఉండడం కోల్ ప్రొడక్షన్ కు కూడా సహాయపడుతుందని, కొత్తగూడెం ఏరియా ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి





రవాణాలలో ఎన్నో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ కొత్తగూడెం ఏరియా పేరు సింగరేణి లోనే రికార్డును నెలకొల్పడం ఎంతో సంతోషదాయకమని, దీనికి ముఖ్య భూమిక పోషిస్తూ భాగస్వామ్యులైన ఉద్యోగులను, సూపర్వైజర్లను, యూనియన్లను అధికారులను అభినందించినారు.అనంతరం ఈ సంవత్సరంలో 01. జనవరి 2026నకు గాను సర్వీసులు లింకెడ్ ప్రమోషన్స్ (కొత్తగూడెం ఏరియా (74) %c% సత్తుపల్లి ఏరియా (40)) టైం రేటెడ్ వేకెన్సీ (కొత్తగూడెం ఏరియా (27) %c% సత్తుపల్లి ఏరియా (15)) లలో అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్లను జిఎం అందజేసి ప్రమోషన్ తీసుకున్న ఉద్యోగస్తులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం వారు కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు మార్చి, 2024 సంవత్సరం వరకు సీఎంపీఎఫ్ ఎకౌంట్ లో ఉన్న మొత్తం అమౌంట్ వివరాలను తెలియజేసే స్లిప్పులను అందజేశారు కాంట్రాక్టు ఉద్యోగస్తులు వారి మొత్తం సర్వీసు అయిపోయేంతవరకు ఆ అమౌంట్ ను తీసుకోకుండా దాచుకొని పదవి విరమణ అనంతరం వాటిని సద్వినియోగ పరుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తోపాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్,ఎస్ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ఏజీఎంఇఅండ్ఎం.రామకృష్ణ, బీభత్స, జి.వి మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎస్. యోహాన్, జై క్రిస్టఫర్, వివిధ విభాగాలధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు, సూపర్వైజర్లు, ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు జి.ఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వ కంగా కలిసిన నూతన ఆర్ ఐ

**నారాయణపేట జనవరి 1: (స్కైన్యూస్)**జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్ ఎస్సై గా పని చేసి ఆర్ ఐ గా పదోన్నతి పొంది గురువారం నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో విజయభాస్కర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన నూతన ఆర్ ఐ విజయభాస్కర్కు మూడు స్టార్లు తొడిగి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి కేవలం గౌరవం మాత్రమే కాదు, మరింత బాధ్యతను పెంచుతుందని ఆర్ఐని



కాపాడుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి అని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ ఐ నరసింహ పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయం నందు
# నూతన సంవత్సర వేడుకలు

**కొత్తగూడెం జనవరి 1 (స్త్రై న్యూస్ ):సింగరేణి** ప్రధాన కార్యాలయ ఆవరణలో 2026 నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , విశిష్ట అతిదిలుగా డైరెక్టర్ (పి%ఆ%పి) కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పరిధి లోని అధికారులకు,ఉద్యోగులకు,కుటుంబ సభ్యులకు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, యూనియన్ నాయకులకు కాంట్రాక్టు కార్మికులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరములో కంపనీ కి నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటివరకు 43 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసామని, మిగిలిన మూడు నెలల కాలంలో అందరి సమిష్' క ృషితో పనిచేసి, పనిగంటలను సద్వినియోగం చేసుకుని, మన నిర్దేశిత లక్ష్యాలు సాధించడం కోసం ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి క ృషి చేయాలని తెలిపారు. 2025 సంవత్సరం లో సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధముగా అతి తక్కువ గని ప్రమాదాలు జరిగాయని భవిష్యత్తులో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణ సూత్రాలు పాటిస్తూ పాటు 'ప్రమాదరహిత సింగరేణి'గా అవతరించాలని కోరారు.అలాగే మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే 2030 నాటికి మన కంపెనీ 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంటుందని, చేరుకోవాలని, అందుకు ప్రతీ సింగరేణీయుడు ముఖ్యంగా యువ కార్మికులు గట్టి దీక్షతో పనిచేయాలని, వివిధ వ్యాపార విస్తరణ చర్యల్లో విజయవంతంగా ముందుకు పోతున్న మన సంస్థ ఇలాగే అభివ ృద్ధి పథంలో మరో వందేళ్లపాటు కొనసాగాలని, దీని కోసం ప్రతీ కార్మికుడు, అధికారి



తమను తాము సమర్ధవంతంగా తీర్చిదిద్దుకోవాలని, ఇచ్చిన పని గంటలను సద్వినియోగం చేస్తూ, ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణకు తోడ్పడాలని తెలిపారు.సింగరేణియులు వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యలతో, సుఖ శాంతులతో వర్ధిల్లాలని తెలియజేసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందజేశారు.జిఎం (పర్సనల్) వెలేూరే%ఆ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , డైరెక్టర్ డైరక్టర్(పి%ఆ%పి)కే.వెంకటేశ్వర్లు గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్ , సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీ పతి గౌడ్ కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు,అధికారులు,ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంధి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## నీటి హక్కు సాధనకు
# మరో ఉద్యమం...

**ప్రభుత్వం మెడలు వచ్చేందుకు కలిసి రావాలి.**
**స్వార్థాన్ని వీడి ప్రజల కోసం పనిచేయాలి.**
**కోర్టులకు తప్పుడు సమాచారం దారుణం.**
**మాజీమంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ జనవరి ( స్త్రై న్యూస్)** నదుల పరివాహక ప్రాంతంలో జీవించే ప్రజలకు మాత్రమే ఆ నీటిపై హక్కు ఉంటుందని అధికారులు కోర్టుకు తప్పుడు సమాచారం అందించి ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతూ క ృష్ణానది జలాలను ఇతర ప్రాంతాలకు తరలించడాన్ని మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగ ృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు మంత్రులు ఎమ్మెల్సీలు డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్న ఎందుకు అడ్డుకోవడం లేదని విమర్శించారు ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎన్నికైన నేతలు బాధ్యతలు విస్మరించడం జరుగుతుందని నీటి హక్కు సాధన కోసం మరో ఉద్యమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. క ృష్ణానది జలాలను 574 టీఎంసీలు వాడుకునేందుకు హక్కు ఉండని వాటిని కాలరాసేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని అన్నారు. పాలకులు ప్రభుత్వాలు శాశ్వతం కాదని ప్రజల హక్కులు కాపాడే నేతలు మాత్రమే ప్రజలలో ఉంటారని వివరించారు. నల్లగొండ జిల్లాలో 17 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా ఇప్పటికే 14 లక్షలకు సాగునీరు అందుతుందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 36 లక్షల ఎకరాల సాగుభూమి ఉండగా 7 లక్షల ఎకరాలకు కూడా సాగునీరు అందడం లేదని వివరించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో ఐదు మోటర్లు పనిచేయవలసి ఉండగా మూడు మోటర్లు దంచమయ్యాయని వాటి



స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి రిజర్వాయర్లను నిండుకుండలా మార్చాలని కోరారు. అధికారులు కోర్టులకు తప్పుడు సమాచారం ఇవ్వడం దారుణమని అన్నారు నేతల కక్కుర్తితో రైతులకు తీరని నష్టం జరుగుతుందని వివరించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అన్ని మోటార్లను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు కాలువల సామర్థ్యాన్ని డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఏర్పాటుచేసి పూర్తి ఆయకట్టుకు నీరు అందించాలని అప్పటివరకు పాలకులపై చేసే పోరాటానికి విపక్షాలు కలిసి రావాలని కోరారు. తాను మంత్రిగా ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ప్రజలకు సేవకుడిగా పనిచేశాను కానీ నేటి పాలకులు బాధ్యతలు విస్మరించి స్వార్థంతో పని చేస్తూ ఈ ప్రాంత ప్రజల రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు ఈ సమావేశంలో నాయకులు అర్జు రవి బాలగౌడ్ లక్ష్మయ్య వెంకట స్వామి అర్జునయ్య సత్యం భీముడు అహ్మద్ భీమయ్య వెంకటేష్ విష్ణు? చారి దిష్ రాజు రవీందర్ గౌడ్ సుబ్బయ్య లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# గరిమెళ్ళపాడు హెచ్ ఎన్ టి సి ను సందర్శించిన జిల్లా కలెక్టర్...





**చుంచుపల్లి జనవరి 1 (స్త్రై న్యూస్ ):**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఈ రోజు (గురువారం) గరిమెళ్ళపాడు హెచ్ఎన్టీ నర్సరీని సందర్శించారు. సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉన్న గరిమెళ్ళపాడు హెచ్ఎన్టీ ను పూర్తిగా కలియతిరిగి పరిశీలించారు. గతంలో ఉన్న పాత భవనాలను ఒక్కొక్కటిగా నిశితంగా పరిశీలించారు.అలాగే ప్రస్తుతం నర్సరీలో ఉన్న మొక్కలు, గతంలో ఉన్న మొక్కలు, వివిధ విభాగాలు తదితర ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడి, హార్టికల్చర్ సిబ్బంది రాజారామ్ నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.తదనుగుణంగా గతంలో నర్సరీ ఏ విధంగా ఉండేదో, ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందో సమీక్షించి, మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అవసరమైన చర్యలపై ప్రణాళికలు రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకప్పటిలాగా మళ్లీ పూర్వ వైభవం తీర్చిదిద్దేలా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు రూపొందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం..!

**(శ్రీశైలం: (స్త్రై న్యూస్) జనవరి 1** శ్రీశైలం :శ్రీశైలం దేవస్థానం లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజుల మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామ ృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక



సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందారు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## కొత్తగూడెం ఏరియా సేవ నూతన సంవత్సర వేడుకలు - 2026

**సింగరేణి జనవరి1(స్త్రై న్యూస్ ):**గురువారం)న గత నెల 24, డిసెంబర్ 2025న ప్రారంభించున్న జ్యూట్ బ్యాగ్ మేకింగ్ కోర్స్ నేర్చుకుంటున్న సి.ఈ.ఆర్ క్లబ్ ను కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి మధురవాణి సందర్శించి వారు నేర్చుకుంటున్న జ్యూట్ బ్యాగ్ తయారీ కోర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ జ్యూట్ బ్యాక్ తయారీ ని శ్రద్ధతో క్రమశిక్షణతో తగిన సమయాలలో హాజరై తయారీ నేర్చుకోవాలని వారి కుటుంబాలను ఆర్థికంగా మెరుగుపరుచుకోవాలని అన్నారు.ప్రస్తుతం కాలంలో ప్లాస్టిక్ ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణ కాలుష్యం అవుతున్నదని కేంద్ర ప్రభుత్వం ఈ జ్యూట్ బ్యాగ్ తయారీ కార్యక్రమాలను నిరుద్యోగ మహిళలకు నేర్పించి వారికి స్వయం ఉపాధి చేకూరేలా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ఈ కార్యక్రమాలను చేపట్టారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా



తెలియజేశారు.అనంతరం వారు సి.ఈ.ఆర్ క్లబ్ నందు జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్చుకుంటున్న సేవా సభ్యులతో నూతన సంవత్సరం-2026 సందర్భముగా సేవా సెక్రటరీ వై అనిత లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు శ్రీమతి



జి మధురవాణి తో పాటు సేవా సెక్రెటరీ వై. అనిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్పిస్తున్న టీచర్ పద్మావతి సేవ కో-ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, నేర్చుకుంటున్న సేవా సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు, పార్టీ నాయకులు

**రంగారెడ్డి జిల్లా స్త్రై న్యూస్, జనవరి 1 :-** రంగారెడ్డి జిల్లాలోని షాద్నగర్ పట్టణంలో ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టు కేపీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్, ఆల్ ఇండియా క ృష్ణ? మహేష్ ప్రజా సేన అధ్యక్షుడు



ఎండి ఖాదర్ గోరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎల్లవేళలా సుఖసంతోషాలతో నవ్వుతూ ఉండాలని ఎమ్మెల్యే శంకర్ అంకితభావంతో నియోజకవర్గంలో ప్రగతి వెలుగులు నిండాలి, అసెంబ్లీ అందంగా ముస్తాబవ్వాలి నీ పేరు చిరస్థాయిగా నిలుచుకోవాలి అంటూ సీనియర్ జర్నలిస్టు కేపీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్, ఆల్ ఇండియా క ృష్ణ? మహేష్ ప్రజా సేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి ఆకాంక్షించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతి కాలం లోనే ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చారని ప్రశంసించారు భవిష్యత్తులోను షాద్ నగర్ ను షాన్ దార్ గా ముందుకు తీసుకు వెళ్లడం ఆయనకే సాధ్యమని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ ఈ నూతన సంవత్సరం నియోజకవర్గంలో అందరికీ ఆనందాలను పంచాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రానున్న కొత్త ఏడాదిలో నియోజకవర్గం ప్రగతి దిశగా మరింత వేగంగా అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఐక్యతకు ప్రతీక సామరస్యానికి వేదిక జహంగీర్ పీర్ దర్గాహ్

**ముజావర్ల ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలకు ముందు జెపి దర్గాహ్ లో ఫాతిహా ఉత్సవాలు**

**బాబాకు చాదర్ సమర్పించిన నేతలు, భక్తులు**

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో మతాల ఐక్యతకు ప్రతీకగా అన్ని మతాల సంప్రదాయాలను ఒకే చోట ఆవిష్కరించే వేదికగా నిలిచిన జహంగీర్ పీరు దర్గా లో ముజావర్లు ఉర్సు ఉత్సవాలకు ముందు నిర్వహించే ఫాతేహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు నూతన సంవత్సర తొలి దినం మరో వైపు ఉర్సు ఉత్సవాల ప్రారంభ సమయం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కేపీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్, ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజా సేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి, ఎమ్మెస్ సత్యనారాయణ మిట్టు నాయక్ ఎన్ని మూల నర్వ సర్పంచ్ గోపాల్ తస్లీమ్ రషీద్ ఖాలెద్ షౌకిర్, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బాబాకు దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం



భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు జాంగిర్ పీర్ దర్గా ఐక్యతకు ఆనవాలమని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభిప్రాయపడ్డారు ఎక్కడ కనిపించని మతాల ఐక్యత జాంగిర్ పీర్ దర్గా కనిపిస్తుందని ఆయన వెల్లడించారు ఉత్సవాలకు ముందు ముజావర్లు ఈ



కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ప్రపంచ శాంతిని కోరుతూ నిత్యం ప్రార్థిస్తుంటారని అన్నారు పురుషు ఉత్సవాలకు ముందు ఆనవాయితీగా ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు ఉర్సు ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## సబిత ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు




**రంగారెడ్డి జిల్లా స్త్రై న్యూస్, జనవరి 1 :-** రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాటు మండల నాయకులు చటారి దశరథ్, చాకలి కృష్ణ, రాంప్రసాద్,మల్లారెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,అబ్దుల్ ఘని,చందు,ఉపేందర్ రెడ్డి, బ్యాగరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారికి బృహత్సంహితలు


# పానుగంటి సాక్షి వ్యాసాలు





పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటకకర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి. పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహా రావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915–16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్థభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశుల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాధునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాధుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో జనవరి 1 న , 1940లో మరణించారు.

# మహాత్ముని ఆంతరంగికుడు మహదేవ్ దేశాయ్



మహదేవ్ దేశాయ్ పేరు చాలా మందికి తెలియకపోవచ్చు. ఈ తరం వారికి ఈ పేరు అపరిచితమై ఉండవచ్చు. జాతిపిత మహాత్మాగాంధీ సేవకోసం సర్వం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి. అంతకన్నా ఆంతరంగికుడు. ఆయన లేకుండా మహాత్ముని జీవితం గురించి సంపూర్ణంగా తెలిసేది కాదంటే అతిశయోక్తి కాదేమో. ఆయన ఆయన మహాత్మా గాంధీ యొక్క వ్యక్తిగత కార్యదర్శి. గాంధీకి సంబంధించిన ప్రతి విషయం ఆయనే స్వయంగా దేశాయే చూసేవారు. మహదేవ్ దేశాయ్ (1 జనవరి 1892– 15 ఆగస్టు 1942) భారత స్వాతంత్ర్య సమర యోధులు, రచయిత. మహదేవ్ దేశాయ్ 1892 జనవరి 1 న గుజరాత్ లోని సూరత్ జిల్లాలో సారస్ అనే గ్రామంలో ఉపాధ్యాయుడైన హరిభాయి, జన్మాబెన్ దంపతులకు జన్మించారు. 13 సంవత్సరాల వయసులో మహదేవ్ దుర్గాబెన్ ను వివాహ మాడారు. ఆయన సూరత్ ఉన్నత పాఠశాల, ముంబయిలోని ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీలో చదివారు. ఆయన బి.ఎ పట్టభద్రుడు. మహదేవ్ దేశాయ్ మొదటిసారి 1915 లో గాంధీని కలిసారు. దేశాయ్ 1917లో సబర్మతీ ఆశ్రమంలో ఆయన భార్య దుర్గాబెన్‌తో పాటు చేరారు. ఆ సంవత్సరం చంపారన్ ఉద్యమం జరిగింది. ఆయన డిసెంబర్ 13,1917 నుండి ఆగస్టు 14,1942 వరకు ఆయన మరణించే తేదీ ముందురోజు వరకు ఒక డైరీని నిర్వహించారు. దానిలో ఆయనకు మహాత్మాగాంధీ సాన్నిహిత్యం గురించి వ్రాసారు. బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని 1919లో అరెస్టు చేసినపుడు గాంధీజీ తన వారసునిగా దేశాయ్ ను ప్రకటించారు. దేశాయ్ మొదటిసారి 1921 లో అరెస్టు కాబడి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆయన 25 సంవత్సరాలపాటు గాంధీజీకి వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్నారు. ఆయన నిజానికి గాంధీకి హోం, విదేశాంగ కార్యదర్శి. ఆయన ప్రతీ విషయాన్ని నిర్వహించేవారు. అన్ని యేర్పాట్లు చేసేవారు. ఆయన కార్యాలయాన్ని ఒక అతిథి గృహంగా, వంటగదిగా నిర్వహించే వారు. ఆయన అనేక మంది అతిథులను చూసేవారు. గాంధీజీ కంటే ముందే వేకువ జామున లేచేవారు. రెండవది గాంధీతో నిరంతరం గడపేవారు. ఆరోజు జరిగిన విషయలను డైరీలో నమోదు చేసేవారు. 1920 లో మోతీలాల్ నెహ్రూ తన వార్తాపత్రిక అయిన ఇండిపెండెంట్ ను అలహాబాద్ నుండి నడపడానికి గాంధీ నుండి మహాదేవ్ దేశాయ్ సేవలను కోరారు. ఇండిపెండెంట్ ప్రింటింగ్ ప్రెస్‌ను బ్రిటిష్ ప్రభుత్వం జప్తు చేసిన తరువాత చేతితో వ్రాసిన సైక్లోస్టైల్ వార్తాపత్రికను బయటకు తీసుకురావడం ద్వారా దేశాయ్ ఒక సంచలనాన్ని సృష్టించారు దేశాయ్. 1921 లో దేశాయ్‌ను తన రచనలకు ఒక సంవత్సరం కఠినమైన జైలు శిక్ష విధించారు. దేశాయ్ 1924 లో నవజీవన్ సంపాదకుడిగా బాధ్యతలు స్వీకరించారు. 1925 నుండి గాంధీ ఆత్మకథ, యంగ్ ఇండియాలో దాని సీరియల్ ప్రచురణ కోసం ఆంగ్లంలోకి అనువాదం ప్రారంభించారు. మరుసటి సంవత్సరం ఆయన సత్యాగ్రహ ఆశ్రమ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ అయ్యారు. నవజీవన్ లో ప్రచురించిన తన వ్యాసానికి గుజరాతీ సాహిత్య పరిషత్ నుండి బహుమతిని వచ్చింది. ఆయన సర్దార్ పటేల్‌తో కలిసి బార్డోలి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గుజరాతీలోని సత్యాగ్రహ చరిత్రను వ్రాసారు. దీనిని అతను ఆంగ్లంలోకి ది స్టోరీ ఆఫ్ బార్డోలిగా అనువదించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఆయన్ను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కాని గాంధీ-ఇర్విన్ ఒప్పందాన్ని అనుసరించి, జైలు నుండి విడుదలయ్యారు. గాంధీతో పాటు మిరాబెన్, దేవదాస్ గాంధీ, ప్యారేలాల్ లతో కలిసి రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యాడు. కింగ్ జార్జ్ %ు% ను కలిసేందుకు వెళ్ళిన గాంధీతో పాటు వెళ్ళిన ఏకైక వ్యక్తి ఆయన. 1932 లో దేశాయ్‌ను మళ్లీ అరెస్టు చేసి గాంధీ, సర్దార్ పటేల్‌తో కలిసి జైలుకు పంపారు. 1933 లో విడుదలైన తరువాత, ఆయన్ను తిరిగి అరెస్టు చేసి బెల్గాం జైలులో అదుపులోకి తీసుకున్నారు. జైలులో ఉన్న ఈ సమయంలోనే ఆయన "గీత ప్రకారం గాంధీ" పుస్తకాన్ని రాశారు. ఇది ఆయన మరణానంతరం 1946 లో ప్రచురించ బడింది. దేశాయ్ 1939 లో రాక్‌కోట్, మైసూర్ రాచరిక రాష్ట్రాలలో ప్రజల ఉద్యమాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. 1940 వ్యక్తిగత సత్యాగ్రహ సమయంలో సత్యాగ్రహాలను ఎన్నుకునే బాధ్యతను తీసుకున్నారు. దేశాయ్ యొక్క చివరి జైలు శిక్ష 1942 ఆగస్టు 8 నాటి క్విట్ ఇండియా ప్రకటన తరువాత జరిగింది. ఆయన 1942 ఆగస్టు 9 ఉదయం అరెస్టు చేయబడ్డారు. ఆరు రోజుల తరువాత భారీ గుండె పోటుతో మరణించే వరకు గాంధీతో పాటు అగా ఖాన్ ప్యాలెస్‌లో ఉన్నారు. ఆగస్టు 15 1942 న ఉదయం మరణించేటప్పుడు దేశాయ్‌కు 51 సంవత్సరాలు. గాంధీజీ స్వయంగా దేశాయ్ భౌతిక కాయానికి స్నానం చేయించారు. ఆ పాలెస్ మైదానంలో ఆయనను దహనం చేసారు. ఆ ప్రదేశంలో ప్రస్తుతం ఆయన సమాధి ఉంది. భారత తపాలా శాఖ దేశాయ్ గౌరవార్థం 1983లో తపాలా బిళ్ళపై ఆయన బొమ్మను ముద్రించింది. మహదేవ్ దేశాయ్ గౌరవార్థం ఆయన పేరుతో మహదేవ్ దేశాయ్ సమాజసేవ మహావిద్యాలయ, గురజాత్ విద్యాపీఠ్ యొక్క సైన్స్, ఆర్ట్స్ విభాగం ఆయన పేరుతో నామకరణం చేసారు.

## డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు



**నారాయణపేట జనవరి 1:( స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను డి పి అర్ ఓ ఎం. ఎ రషీద్ జర్నలిస్టులతో కలిసి జరుపుకున్నారు. టి యు డబ్ల్యు జే ఎచ్143 యూనియన్ తరపున జిల్లా డి పి ఆర్ ఓ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేదారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి విలేకరులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ వారధి నవీన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంత రాం,యూనియన్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,ఎలక్ట్రానిక్ మీడి యా అధ్యక్షుడు రాజశేఖ ర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విష్ణు వర్ధన్,ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సర్గం,అక్రిడేషన్ కమిటీ మెంబర్అంబాదాస్,సంతోష్,అర్షద్,శ్రీనివాస్,కృష్ణ,మధు,నర్సింహ,రఫీ,లక్ష్మీకాంత్,తాహిర్,న వాజ్ ,అజర్ పాల్గొన్నారు.

## ఘనంగా సత్యేంద్ర నాథ్ బోస్ జయంతి





**నాగర్ కర్నూల్ జనవరి 1( స్కై న్యూస్)** క్లాస్ మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సత్యేంద్రనాథ్ బోస్ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు అనంతరం క్లబ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పరమేష్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ లగిశెట్టి కోదండరాములు లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించేందుకు క్లాస్ మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అందుకు మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించడంతోపాటు భవిష్యత్తు లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు శ్యాంసుందర్ ఉపాధ్యాయులు రామకృష్ణ అంజత్ తదితరులు పాల్గొన్నారు

## టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




**నారాయణపేట జనవరి 1:( స్కై న్యూస్)** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ)తెలంగాణ తహసీల్దార్ అసో సియేషన్? (టీజీటీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరే ట్ వీడియో కానారేన్స్ హల్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను చేతుల మీదు గా ఆవిష్కరించారు. ఈ సందరరేగా టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ యూనియన్ నాయకులు అదనపు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు చింత రవి, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, తహసీల్దార్ బక్క శ్రీను,ఉపా ధ్యక్షులు రామక్రిష?, హజారే బి,రాణి దేవి,బాలరాజు, తహసీల్దార్ లు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌంట్ కార్మెల్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు




రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని రంగారెడ్డి కాలనీలో ఉన్న మౌంట్ కార్మెల్ ప్రేయర్ హౌస్‌లో నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ప్రత్యేక ప్రార్థనలతో జరిగిన ఈ కార్యక్రమంలో సేవకులు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన చేవెళ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి విశ్వాసులతో మమేకమై నూతన సంవత్సరం అందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

## శ్రీఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కరపత్రం విడుదల...




**నారాయణపేట జనవరి 1:( స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం కొరకు ఏర్పాటైన విగ్రహ ప్రతిష్టాపన సమితి ద్వారా గురువారం మహంకా ళి దేవాలయంలో కరపత్రం విడుదల చేశారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో శివాజీ విగ్ర హం ఏర్పాటు చేయాలని అందుకు అన్ని వర్గాల ప్రజల సహకారాన్ని తీసుకుని ముందుకు వెళ్లాలని సమితి సభ్యులు నిర్ణయించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ నగర సంగ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,పెద్దలు జి కే.కూర్మన్న,రఘురామయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి,కన్న శివ కుమార్, పవన్ లాహోటి, రఘువీర్ యాదవ్,గడ్డం తిప్ప న్న,పోషల్ వినోద్,విజయ్ సాగర్, శ్రీపాద కులకర్ణి, శ్రవణ్,ప్రవీణ్,నవీన్,అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఒక్క డ్రింక్ డైట్‌లో ఉంటే.. ఈజీగా బరువు తగ్గొచ్చు!




ఈ మధ్య కాలంలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అధిక బరువు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు డైట్‌లు ఫాలో అవ్వడం, జిమ్‌కు వెళ్లడం చేస్తుంటారు. కానీ వాళ్లు ఎంత ప్రయత్నించినా బరువును పూర్తిగా తగ్గించుకోలేరు. అయితే మన పూర్వికుల కాలం నుంచి ఆచరణలో ఉన్న ఒక చిట్కా మాత్రం ఈ సమస్యను పరిష్కరించడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. అదే దాల్చిన చెక్కా నీరు. దాల్చినచెక్క నీటిలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచే లక్షణాల కలిగి ఉంటాయి. ఈ నీటిని రోజూ తాగడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. 2026లో ఫ్యాట్‌లాస్ జర్నీని స్టార్ట్ చేసే వారికి ఈ పానియం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే మీకు మరో గుడ్‌న్యూస్ ఏమిటంటే దీనికి మీరు వందలు, వేల రూపాయలు ఖర్చు చేయాల్సి పనిలేదు. చాలా తక్కువ ఖర్చుతో దీనిని తయారు చేసుకోవచ్చు. బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి ఈ పానియం ఎంతో ప్రయోజకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. అలాగే మీకు అతిగా ఆకలి వేయకుండా ఎక్కువ సేపు కడుపు నిండి అనుభవాన్ని ఇస్తుంది. దీని ద్వారా మీరు తక్కువ తినడానికి దోహదపడుతుంది. మీ రోజు వారి ఆహారంతో పాటు మార్నింగ్ ఈ డ్రింక్‌ను తీసుకుంటే దాని ప్రయోజనాలను పొందచ్చు. రోగనిరోధక శక్తి: దాల్చినచెక్కలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరం ఇన్ఫెక్షన్లు, వైరస్‌లతో పోరాడి శరీరంలోని విషాన్ని బయటకు పంపుతాయి. రోజూ మార్నింగ్ మీరు ఈ నీటిని తాగడం ద్వారా మీ శరీరంలో రోగనిరోధక శక్తి పెరగుతుంది. ఇది మీ శరీరానికి లోపల నుంచి శక్తిని అందిస్తుంది. అలాగే కాలానుగన వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. గట్ హెల్త్ : మీ గట్ హెల్త్‌ను కాపాడడంతో కూడా దాల్చినచెక్క నీరు చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను సున్నితంగా ప్రేరేపించి మనం తిన్న ఆహారాన్ని సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుంది. అలాగే ఉబ్బరం, ఎసిడిటీ, గ్యాస్ వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఈ డ్రింక్ ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. గుండె ఆరోగ్యం: ఈ డ్రింక్ రోజూ తాగడం ద్వారా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. తర్వాత రక్తపోటు కూడా తగ్గుంది. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. దాల్చిన చెక్కలో ఉండే ఇన్ఫ్లమేటరీ లక్షణాలు రక్తనాలను రక్షించి గుండె సంబంధించి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తద్వారా మీరు ఎలాంటి గుండె జబ్బుల భారీగా పడకుండా ఉంటారు.

# బీరకాయ డైట్‌తో బోలెడన్నీ లాభాలు!




భారతదేశంలో చాలా సాధారణంగా తినే కూరగాయ బీరకాయ. ఇది వివిధ రకాల పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. దీనితో తయారు చేసిన వంటకాలు చాలా మంది ఇష్టంగా తింటుంటారు. ఇది మృదువుగా, సులభంగా కరుగుతుంది. కాబటి దీనిని వండటం కష్టం కాదు. అంతేకాదు..క్రమం తప్పకుండా తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? బీరకాయలో నీరు పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. బీరకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుకోవచ్చు. బీరకాయలో ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీనిని తినడం ద్వారా మలబద్ధకం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. జీర్ణశక్తి బాగుంటుంది. ఈ కూరగాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా కాపాడుతుంది. తద్వారా డయాబెటిస్ ముప్పు తగ్గించుకోవచ్చు. బీరకాయ నేచురల్ డీటాక్సిఫయర్ లాగా పనిచేసి కాలేయాన్ని శుభ్రం చేయడంలో సహాయపడుతుంది. కాలేయం నుంచి విష పదార్థాలను బయటకు పంపిస్తుంది. తద్వారా ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. బీరకాయలో కేలరీలు తక్కువగా, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది తింటే తొందరగా కడుపు నిండి ఆకలి తగ్గుతుంది. తద్వారా ఫ్యాట్ ఏర్పడకుండా ఉంటుంది. బరువు అదుపులో ఉంటుంది. బీరకాయలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు కీళ్ల మంట, వాపు నుంచి కాపాడుతాయి. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. బీరకాయలో యాంటీ ఆక్సిడెంట్లు, వాటర్ కంటెంట్ చర్మాన్ని మృదువుగా ఉంచుతాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మ కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. తద్వారా స్కిన్ హెల్తీగా ఉంటుంది. మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు బీరకాయలో ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటు పెరగకుండా కాపాడి గుండెపై ఒత్తిడి నివారిస్తాయి. తద్వారా వయసు పెరిగినా గుండెను బలంగా ఉంచుకోవచ్చు. బీరకాయలో యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు, వాటర్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కిడ్నీల వడబోత ప్రక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# పల్లీలు వీరు తినకూడదు!



వేరుశెనగకు అలెర్జీ ఉన్నవారు వాటిని తినకుండా ఉండాలని చెబుతున్నారు. ఎందుకంటే అవి గొంతు నొప్పి, చర్మ సమస్యలు, జీర్ణ సమస్యలు, శ్వాస ఆడకపోవడానికి కారణమవుతాయి. కొంతమందికి పల్లీలు పడవు. వీరికి పల్లీలు తినగానే వాంతులు, పెదాలు ఉబ్బడం, నాలుక మొద్దుబారిపోవడం, గొంతు వాచినట్లుగా అవ్వడం జరుగుతుంది. ఇలాంటి వారు పల్లీలకు దూరంగా ఉండటం మేలు. వేరుశెనగ తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ఈ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వేరుశెనగకు అనేక ప్రతికూలతలు కూడా ఉన్నాయి. వేరుశెనగకు అలెర్జీ ఉన్నవారు వాటిని తినకుండా ఉండాలని చెబుతున్నారు. ఎందుకంటే అవి గొంతు నొప్పి, చర్మ సమస్యలు, జీర్ణ సమస్యలు, శ్వాస ఆడకపోవడానికి కారణమవుతాయి. కొంతమందికి పల్లీలు పడవు. వీరికి పల్లీలు తినగానే వాంతులు, పెదాలు ఉబ్బడం, నాలుక మొద్దుబారిపోవడం, గొంతు వాచినట్లుగా అవ్వడం జరుగుతుంది. ఇలాంటి వారు పల్లీలకు దూరంగా ఉండటం మేలు. ఆస్తమా వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు పల్లీలు తినకపోవడమే మంచిది. ఇది ఈ సమస్యలను మరింత పెంచుతుంది. అందుకే శ్వాస సమస్యలు ఉంటే జీడిపప్పు, బాదం, గుమ్మడి గింజలు వంటివి తినడం మేలు. పల్లీలు తినగానే కొంతమందికి చర్మంపై ర్యాషెస్ వస్తాయి. ఇలా దద్దుర్లు వస్తే కూడా పల్లీలకు వీలైనంత దూరంగా ఉండటం మేలు. ఫ్యాటీ లివర్ వంటి కాలేయ సంబంధ సమస్యలు ఉన్నవారు కూడా పల్లీలు తినొద్దు. ఎందుకంటే పల్లీలు లివర్‌లో కొవ్వు పెంచి సమస్యను తీవ్రతరం చేస్తాయి. రక్తం పల్చబడటం కోసం కొంతమంది మెడిసిన్ వాడుతుంటారు. ఇలాంటి వారు పల్లీలు తీసుకోకపోవడమే మంచిది. పల్లీలలో ప్రోటీన్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింత పెంచుతుంది. అందుకే దీర్ఘకాల కిడ్నీ సమస్యలు ఉన్నవారు పల్లీలకు దూరంగా ఉండాలి. పల్లీలు ఎక్కువగా తింటే బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే పల్లీలను మితంగా తీసుకోవడం మంచిది. ఉడికించిన లేదా వేయించిన పల్లీలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ ఉప్పు కలిపిన, డీప్ ఫ్రై చేసిన పల్లీలు అస్సలు తినకూడదు. ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 50గ్రాముల పల్లీలు తినడం మంచిది. బరువు తగ్గాలని చూసేవారు రోజుకు 30గ్రాములకు మించి పల్లీలు తీసుకోకపోవడమే మంచిది.

# వెల్లుల్లిని ఇలా తింటే గుండె పదిలం!



ఉదయాన్నే పరగడుపున ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బల్ని తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయి. వెల్లుల్లిని నమిలి తినడం ఇష్టం లేకపోతే నీటితో కలిపి మింగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి ముక్కల్ని తేనెలో కలిపి తీసుకోవచ్చు. ఈ రెండిటీని కలిపి తీసుకోవడం వల్ల గుండె నాళాలు ఆరోగ్యంగా మారుతాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించబడతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. ఉదయాన్నే పరగడుపున ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బల్ని తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయి. వెల్లుల్లిని నమిలి తినడం ఇష్టం లేకపోతే నీటితో కలిపి మింగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి ముక్కల్ని తేనెలో కలిపి తీసుకోవచ్చు. ఈ రెండిటీని కలిపి తీసుకోవడం వల్ల గుండె నాళాలు ఆరోగ్యంగా మారుతాయి. వెల్లుల్లి టీ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మరిగించిన నీటిలో వెల్లుల్లి రెబ్బల్ని కలిపి తాగితే రక్తప్రసరణ మెరుగుపడుతుంది. పాలలో వెల్లుల్లి కలిపి మరిగించాలి. ఈ పాలను రాత్రి పడుకునే ముందు తాగితే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా మారుతుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసంలో వెల్లుల్లి రెబ్బలు లేదా వెల్లుల్లి పేస్ట్ కలిపి తాగాలి. దీని వల్ల ధమనులు ఆరోగ్యంగా మారుతాయి. కొంతమందికి పచ్చి వెల్లుల్లి పడదు. అటువంటి వారు వెల్లుల్లిని వేయించి తినొచ్చు. వేయించిన వెల్లుల్లి బీపీని కంట్రోల్ చేస్తుంది. మొలకెత్తిన వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కండరాల్ని బలంగా ఉంచుతాయి. వెల్లుల్లి పొడి చేసుకొని ఆహార పదార్థాల్లో కలిపి తీసుకోవచ్చు. వెల్లుల్లి పొడిని మజ్జిగలో కలిపి కూడా తీసుకోవచ్చు. వెల్లుల్లి రెబ్బల్ని ఆలివ్ ఆయిల్‌లో నానబెట్టి తీసుకోవాలి. ఆలివ్ ఆయిల్‌తో కలిపి తీసుకుంటే గుండె ఆరోగ్యంగా మారుతుంది. వెల్లుల్లి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీన్ని రోజూ తినడం మధుమేహ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది శరీరం కొవ్వును వేగంగా కాల్చడానికి సహాయపడుతుంది. ఉదయం పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల బరువు తగ్గవచ్చు. వెల్లుల్లి శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు కాలేయాన్ని నిర్విషీకరణ చేసి, శరీరాన్ని ఆరోగ్యంగా, శక్తితో నింపుతాయి. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. కడుపులో గ్యాస్, అజీర్ణం మరియు మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లిలోని యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మాన్ని స్పష్టంగా, ప్రకాశవంతంగా మార్చడంలో సహాయపడతాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారించడంలో మరియు జుట్టును బలోపేతం చేయడంలో కూడా సహాయపడుతుంది.

## బిజినెస్

### స్టాక్ మార్కెట్ల నుంచి రూ. 1.6 లక్షల కోట్ల నిధులు తీసుకెళ్లిన ఎఫ్‌పీఐలు



విదేశీ ఇన్వెస్టర్లు ఈ ఏడాది భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి రికార్డు స్థాయిలో నిధులు ఉపసంహరించుకున్నారు. భారత కరెన్సీ రూపాయితో పాటు ఇతర కరెన్సీలూ అస్థిరం గా ఉండటం, ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు, ముఖ్యంగా అమెరికా విధించిన అధిక సుంకాలు, అధిక వాల్యూయేషన్ల కారణంగా మదుపర్లు రిస్క్‌ను తగ్గించుకోవడంతో రికార్డు స్థాయిలో రూ. 1.6 లక్షల కోట్లను వెనక్కి తీసుకున్నారు. ఇదే సమయంలో అమెరికా మార్కెట్ల నుంచి ఎక్కువ రాబడి ఉండటంతో నిధులను తరలించారు. కొందరు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐ) స్టాక్ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్న నిధులను బాండ్లు వంటి సురక్షితమైన సాధనాల్లో పెట్టుబడిగా పెట్టారని, అలాగే ఇప్పటివరకు రూ. 59,000 కోట్లను డెట్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేశారని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. ఈ ధోరణి కారణంగా 2025 ఏడాది ఇప్పటివరకు అత్యధికంగా ఎఫ్‌పీఐలు ఎక్కువ నిధులు ఉపసంహరించుకున్న ఏడాదిగా నిలిచింది. ఇదివరకు 2022లో రికార్డు స్థాయి రూ. 1.21 లక్షల కోట్ల విలువైన నిధులను వెనక్కి తీసుకున్నారు. విదేశీ ఇన్వెస్టర్లు నిధులను వెనక్కి తీసుకెళ్లినప్పటికీ దేశీయ మదుపర్ల కొనుగోళ్ల కారణంగా మన స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి తగ్గిందని విశ్లేషకులు వెల్లడించారు.

### భారత్‌లో భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్న రోల్స్ రాయిస్



ప్రముఖ బ్రిటిష్ ఏరో–ఇంజిన్ తయారీ సంస్థ రోల్స్ రాయిస్ భారత్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. ముఖ్యంగా జెట్ ఇంజన్లు, నావల్ ప్రొపల్షన్, ల్యాండ్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ ఇంజనీరింగ్‌తో సహా వివిధ విభాగాల్లో అవకాశాలను అందుకోవాలని, పూర్తి సామర్థ్యాన్ని పెట్టుబుల విస్తరణ ప్రణాళికకు అనుగుణంగా యూకే వెలుపల భారత్‌ను అతిపెద్ద కేంద్రంగా ఎంచుకోవాలని చూస్తున్నట్టు రోల్స్ రాయిస్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శశి ముకుందన్ ఆదివారం ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కంపెనీ దేశంలో భారీ పెట్టుబడి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రోగ్రామ్ కింద భారత ప్రభుత్వానికి కంబాట్ జెట్‌లను అందించడానికి కొత్త జనరేషన్ ఏరో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. ఈ కొత్త తరహా యుద్ధ విమానాల కోసం ఇంజిన్లపై పని చేయడానికి రోల్స్ రాయిస్ భారతీయ రక్షణ డిజైనర్లతో మాట్లాడుతోంది. భారత్ సొంతంగా అభివృద్ధి చేయడానికి వీలుగా సాంకేతికత, డిజైన్లను కూడా పంచుకోవాలని భావిస్తున్నట్టు శశి ముకుందన్ వివరించారు. యుద్ధనౌకలు, జలాంతర్గాములలో ఉపయోగించే ఇంజిన్లు అయిన నావల్ ప్రొపల్షన్ సిస్టమ్‌లపై కూడా రోల్స్ రాయిస్ పని చేయాలనుకుంటోంది. ఈ వ్యవస్థలు నౌకలు వేగంగా, మరింత సమర్థవంతంగా కదలడానికి సహాయపడతాయి. ఈ రకమైన సాంకేతికతను కలిగి ఉన్న ప్రపంచంలోని కొన్ని కంపెనీలలో రోల్స్ రాయిస్ ఒకటి. కొత్త పెట్టుబడుల ద్వారా భారత్ మరిన్ని వస్తువులను తయారు చేయడంలో సహాయపడుతుంది, ఉపాధి కల్పిస్తుంది, రక్షణ పరిశ్రమను బలోపేతం చేస్తుంది. అన్నీ సానుకూలంగా జరిగితే, రోల్స్ రాయిస్ భారత్‌ను యూకే, యూఎస్, జర్మనీ లాగా ప్రధాన మార్కెట్లలో ఒకటిగా మార్చుకోవాలని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# ఏడాదికి ఒకసారే రీఛార్జ్.. బీఎస్ఎన్ఎల్ న్యూఇయర్ ప్లాన్

BSNL Connecting Bharat
Securely • Affordably • Reliably

ప్రస్తుత రోజుల్లో మొబైల్ అనేది తప్పనిసరిగా మారిపోయింది. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమైపోయింది. ఒక్క క్షణం ఫోన్ లేకుంటే ఏదో కోల్పోయినట్లు అనిపిస్తుంది, ఏమీ తోచదు. అలాంటి ఫోన్ వాలిడ్ రీఛార్జ్ లేకుండా మూగబోతే మనసున పట్టదు. అప్పు చేసైనా సరే ఫోన్ రీఛార్జ్ చేస్తారు. ప్రీపెయిడ్ కస్టమర్లు గడువు ముగిసే లోపే రీఛార్జ్ చేసుకోవాలి. లేదంటే ఫోన్ కాల్స్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతాయి. దీంతో రీఛార్జ్ గడువు దగ్గరపడుతున్న సమయంలో ఏదో ఆందోళనగా ఉంటుంది. చాలా మంది నెల రోజులు, మూడు నెలల ప్లాన్స్ ఎంచుకుంటారు. దీంతో ప్రతిసారీ గడువు ముగిసే సమయంలోపు రీఛార్జ్ చేయాల్సి వస్తుంది. ఇది ఒకింత చికాకు తెప్పిస్తుందని చెప్పవచ్చు. అంతే కాదు అదనంగా చెల్లించుకోవాల్సి వస్తుంది. తెలియకుండానే అదనపు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. ఈ ఇబ్బందులను, అదనపు భారాన్ని తప్పించుకోవాలంటే లాంగ్ టర్మ్ వ్యాలిడిటీ ప్లాన్స్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఏడాది వ్యాలిడిటీ గల రీఛార్జ్ ప్లాన్స్ ఎంచుకోవచ్చు. ఏడాదికి ఒకసారి రీఛార్జ్ చేస్తే చాలు ఎలాంటి ఇబ్బందులు, అంతరాయం లేకుండా సంవత్సరం మొత్తం కాల్స్, డేటా వాడుకోవచ్చు. ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ న్యూ ఇయర్ ప్లాన్ తీసుకొచ్చింది. ఈ కొత్త ఏడాదిలో ఎలాంటి రాజీ పడాల్సిన పని లేదంటూ సరికొత్త రీఛార్జ్ ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్లాన్ 365 రోజులు వ్యాలిడీ కలిగి ఉంటుంది. ఒక్కసారి రీఛార్జ్ చేస్తే ఒత్తిడి లేకుండా ఏడాది మొత్తం మొబైల్ ఫోన్ వినియోగించుకోవచ్చు. కేవలం రూ.2799తోనే ఈ ప్లాన్ అందిస్తోంది. ఈ ప్లాన్ ద్వారా రోజుకు ఏకంగా 3జీబీ డేటా అందిస్తోంది. అలాగే అపరిమిత కాల్స్ లభిస్తాయి. ఇందులో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా వస్తాయి. ఈ మేరకు న్యూ ఇయర్ ప్లాన్ వివరాలను సోషల్ మీడియా ఎక్స్ వేదికగా బీఎస్ఎన్ఎల్ ఓ పోస్ట్ చేసింది. 'ఈ కొత్త ఏడాదిలో రాజీ పడాల్సినవసరం లేదు. బీఎస్ఎన్ఎల్ రూ.2799 ప్లాన్ ద్వారా రోజుకు 3జీబీ డేటా, అపరిమిత కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు 365 రోజుల వ్యాలిడిటీతో పొందవచ్చు. ఇవన్నీ భారతీయులు నమ్మే స్వదేశీ నెట్‌వర్క్ ద్వారా లభిస్తున్నాయి. నిజమైన డేటా కింగ్ ద్వారా ఈ 2026ను ప్రారంభించండి' అంటూ రాసుకొచ్చింది. ప్రైవేట్ టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వీఐ కంపెనీలు అందిస్తోన్న ఏడాది రీఛార్జ్ ప్లాన్స్‌తో పోలిస్తే ఈ ప్లాన్ ధర చాలా తక్కువే అని చెప్పవచ్చు.

## టెక్ దిగ్గజాలైన యాపిల్, గూగుల్‌ను దాటేసిన వెండి



ప్రపంచంలోని అత్యంత విలువైన ఆస్తుల జాబితాలో వెండి సంచలనం సృష్టిస్తోంది. టెక్ దిగ్గజాలైన యాపిల్, ఆల్ఫాబెట్‌లను అధిగమించి మూడో స్థానానికి చేరింది. త్వరలోనే ఎన్విడియా కార్పొరేషన్‌ను కూడా దాటి, బంగారం తర్వాత రెండో స్థానాన్ని దక్కించుకునే దిశగా పరుగులు తీస్తోంది. తాజా గణాంకాల ప్రకారం, వెండి మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.220 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం 4.592 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో రెండో స్థానంలో ఉన్న ఎన్విడియాకు, వెండికి మధ్య కేవలం 8.1 శాతం వ్యత్యాసం మాత్రమే ఉంది. ఇక 31.598 ట్రిలియన్ డాలర్లతో బంగారం తిరుగులేని అగ్రస్థానంలో కొనసాగుతోంది.వెండి ధరల్లో చారిత్రాత్మక ర్యాలీ కారణంగా దాని విలువ అమాంతం పెరిగింది. శుక్రవారం కామెక్స్ మార్కెట్‌లో స్పాట్ సిల్వర్ ధర ఔన్స్‌కు 75 డాలర్ల మార్కును దాటి కొత్త రికార్డు సృష్టించింది. భారత్‌లోనూ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్లో కిలో వెండి ఫ్యూచర్స్ ధర ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూ. 2,33,115 ఆల్–టైమ్ గరిష్ఠానికి చేరింది.ఇదే జోరు కొనసాగితే వెండి త్వరలోనే ఎన్విడియాను అధిగమిస్తుందని ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా విశ్వాసం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లలో ధరల మధ్య అసాధారణ వ్యత్యాసం ఉందని, సాధారణంగా డాలర్ కంటే తక్కువ ఉండే కామెక్స్, షాంఘై ఎక్స్ఛేంజ్‌ల మధ్య ధరల తేడా ఇప్పుడు దాదాపు 7 డాలర్లకు చేరిందని ఆయన వివరించారు.భారత మార్కెట్లలో వెండి దూకుడు స్పష్టంగా కనిపిస్తోంది. గతేడాది డిసెంబర్ 26న రూ. 91,600గా ఉన్న కిలో వెండి ధర, ఈ ఏడాది డిసెంబర్ 26 నాటికి 153 శాతానికి పైగా పెరిగి రూ. 2,31,879కి చేరింది. ఇదే కాలంలో 10 గ్రాముల బంగారం ధర సుమారు 80 శాతం పెరిగి రూ. 77,460 నుంచి రూ. 1,39,233కు చేరుకుంది.

## స్పోర్ట్స్

# న్యూజిలాండ్ సిరీస్‌కు ముందే 'మరోసారి' రంగంలోకి దిగనున్న విరాట్ కోహ్లి



టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి న్యూజిలాండ్ సిరీస్‌కు ముందే మరోసారి రంగంలోకి దిగనున్నాడు. ఇటీవలే విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరఫున రెండు మ్యాచ్‌లు ఆడిన విరాట్, ఇదే టోర్నీలో మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. జనవరి 6న ఆలుర్‌లో రైల్వేస్‌తో జరుగబోయే మ్యాచ్‌లో విరాట్ బరిలో ఉంటాడని ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ అత్యున్నత అధికారి ఒకరు క్రిక్‌బజ్‌కు లీక్ ఇచ్చారు. ఈ మ్యాచ్ ముగిసిన వెంటనే విరాట్ న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం జనవరి 7న భారత జట్టుతో పాటు బరోడాలో కలుస్తాడు. భారత్, న్యూజిలాండ్ మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జనవరి 11 నుంచి ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టును అతి త్వరలో ప్రకటిస్తారు. ఈ జట్టులో విరాట్ ఉండటం లాంఛనమే. టీ20, టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ ఫార్మాట్‌లో విరాట్ ప్రస్తుతం అత్యుత్త మ ఫామ్‌లో ఉన్నాడు. గత ఆరు ఇన్నింగ్స్‌ల్లో 3 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు చేసి పరుగుల వరద పారిస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో రెండు మ్యాచ్‌లు ఆడిన విరాట్.. ఓ సెంచరీ (ఆంధ్రపై 131), ఓ హాఫ్ సెంచరీ (గుజరాత్‌పై 77) చేశాడు. విరాట్ రైల్వేస్‌తో జరుగబోయే మ్యాచ్‌లోనూ సత్తా చాటితే న్యూజిలాండ్ సిరీస్‌కు ముందు టీమిండియాకు అదనపు ధైర్యం వస్తుంది. విరాట్ తాజాగా సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు (135, 102), ఓ హాఫ్ సెంచరీ (65 నాటౌట్) చేశాడు. అంతకుముందు ఆస్ట్రేలియా పర్యటనలో తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌటైన విరాట్.. చివరి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ (74 నాటౌట్) చేసి ఫామ్‌లోకి వచ్చాడు. విరాట్ ఢిల్లీ జట్టులో ఉండటం వల్ల విజయ్ హజారే ట్రోఫీలో ఆ జట్టుకు కూడా అదనపు బలం చేకూరుతుంది.

## ఆస్ట్రేలియా బ్యాటర్ విధ్వంసం.. టీ20ల్లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ!



మహిళల టీ20 క్రికెట్‌లో మరో వేగవంతమైన అర్ధసెంచరీ నమోదైంది. ఆస్ట్రేలియాకు చెందిన లౌరా హారిస్ న్యూజిలాండ్‌లో జరుగుతున్న టి20 లీగ్‌లో ఈ ఘనత సాధించింది. కేవలం 15 బంతుల్లో ఆమె ఫిఫ్టీ బాదింది. కివీస్ లీగ్ టోర్నీ ఉమెన్ సూపర్ స్మాష్ (డబ్ల్యూఎస్ఎస్)లో ఒటాగో జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె ఆదివారం కాంటర్‌బరీతో జరిగిన మ్యాచ్‌లో చెలరేగింది. అలెగ్జాండ్రాలోని మోలినెక్స్ పార్క్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో లౌరా (15 బంతుల్లో 52బీ 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) దంచేసింది. తద్వారా 2022లో వార్విక్‌షైర్ తరఫున మేరి కెల్లీ చేసిన (15 బంతుల్లో ఫిఫ్టీ) రికార్డును సమం చేసింది. లౌరా వీరబాదుడుతో 146 పరుగుల లక్ష్యాన్ని 15వ ఓవర్లోనే ఛేదించిన ఒటాగో ఈ మ్యాచ్‌లో బోనస్ పాయింట్‌తో గెలిచింది. ఈ సీజన్ మహిళల బిగ్‌బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్)లో నిరాశపరిచిన లౌరా.. న్యూజిలాండ్‌లో మెరుపులు మెరిపించింది. అయితే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ ఆమెకిదే మొదటిది కాదు. ఓవరాల్ టి20 లీగ్‌లలోనే ఆరుసార్లు 50 పైచిలుకు (ఫిఫ్టీలు) పరుగులు చకచకా చేసిన ఘనత ఆమెకు ఒక్కరికే దక్కుతుంది. మూడుసార్లు 18 బంతుల్లో, ఒకసారి 19 బంతుల్లో, ఇంకోసారి 17 బంతుల్లో, ఇప్పుడేమో 15 బంతుల్లో ధనాధన్ అర్ధశతకాల్ని బాదింది. ప్రత్యేకించి మహిళల టి20 క్రికెట్, లీగ్‌లలో ఆమె తప్ప ఇంకెవరూ ఒకసారి మించి వేగవంతమైన అర్ధసెంచరీల్ని బాదలేకపోయారు.

## టీ20ల్లో అరుదైన రికార్డు.. 8 వికెట్లు తీసుకున్న భూటాన్ స్పిన్నర్




**న్యూఢిల్లీ:** భూటాన్ స్పిన్ బౌలర్ సోనమ్ యేషే చరిత్ర సృష్టించాడు. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 8 వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. భూటాన్‌లోని గెలపు సిటీలో మయన్మార్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. డిసెంబర్ 26వ తేదీన ఈ మ్యాచ్ జరిగినట్లు తెలుస్తోంది. 22 ఏళ్ల ఆ బౌలర్ ఏడు పరుగులు ఇచ్చి ఎనిమిది వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భూటాన్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 రన్స్ చేసింది. అయితే టార్గెట్ చేస్తున్న సమయంలో మయన్మార్ జట్టు కేవలం 45 రన్స్‌కే ఆలౌటైంది. భూటాన్ క్రికెట్ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఈ అంశాన్ని పోస్టు చేసింది. సోనమ్ యేషే అసాధారణ రికార్డు నెలకొల్పాడని, 7 పరుగులు ఇచ్చి8 వికెట్లు తీసుకున్నాడని, ఇది వరల్డ్ రికార్డు అని, ఇది ఎంతో అరుదైన ఘటన అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటి వరకు అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో కానీ, ఇతర టోర్నీల్లో కానీ 8 వికెట్లు తీసుకున్న బౌలర్ లేరు. గతంలో మలేషియా పేస్ బౌలర్ సజ్రుల్ ఇద్రస్ 8 పరుగులు ఇచ్చి ఏడు వికెట్లు తీసుకున్నారు. 2023లో చైనాతో జరిగిన మ్యాచ్‌లో ఆ ఘనత సాధించారు.

# రిలీజ్ ముంగిట మరో ట్రైలర్.. చూశారా?




ప్రభాస్ 'రాజాసాబ్' నుంచి మరో ట్రైలర్ వచ్చేసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలోనే ట్రైలర్ రిలీజ్ చేస్తారేమోనని అభిమానులు ఆశపడ్డారు కానీ ఆదికాస్త ఆలస్యమైంది. ఇప్పుడు దాన్ని విడుదల చేశారు. గతంలో తీసుకొచ్చిన ట్రైలర్‌కి ఏ మాత్రం తగ్గకుండా ఇది ఉంది. ఇందులో కామెడీ, హారర్ లాంటి ఎమోషన్స్ బాగానే చూపించారు. ఈ సినిమా.. జనవరి 9న థియేటర్లలోకి రానుంది. 8వ తేదీన రాత్రి ప్రీమియర్లు కూడా వేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే ప్రీమియర్లు, టికెట్ రేట్ల గురించి క్లారిటీ రావొచ్చు. లేదంటే మాత్రం 8వ తేదీ సెకండ్ షోల నుంచి సినిమా రిలీజ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా చేశారు. సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. మారుతి దర్శకుడు. తమన్ సంగీతమందించాడు.

# ట్రెండింగ్ రీల్‌తో.. పెళ్లి తేదీని ప్రకటించిన అల్లు శిరీష్



అల్లువారి ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, స్టార్ హీరో అల్లు అర్జున తమ్ముడు అల్లు శిరీష్ త్వరలో వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనిక తో అల్లు శిరీష్ నిశ్చితార్థం ఇటీవలే ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. దీంతో వీరి పెళ్లి గురించి అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వెడ్డింగ్ డేట్‌ను అల్లు శిరీష్ అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా ఆసక్తికర వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అర్హ, అల్లు అయాన్‌తో కలిసి రీల్ చేస్తూ పెళ్లి తేదీని ప్రకటించారు అల్లు శిరీష్. 'బాబాయ్ పెళ్లి ఎప్పుడు..?' అని పిల్లలు అడగ్గా.. 'మార్చి 6, 2026' అని సమాధానం ఇచ్చారు. ఆ తర్వాత 'సంగీత్ ఎప్పుడు ఉంటుంది..?' అని ప్రశ్నించగా.. 'మనం దక్షిణాదివాళ్లం.. అలాంటివి చేసుకోం' అని చెప్పారు. ఈ రీల్ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తూ కామెంట్స్ పెడుతున్నారు. కాగా, శిరీష్-నయనకది ప్రేమ వివాహం. వారిద్దరికీ హీరో నితిన్ భార్య ఏర్పాటు చేసిన ఫంక్షన్‌లో తొలిసారి పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి, ఇప్పుడు పెళ్లికి దారి తీసింది. ఇరు కుటుంబ సభ్యుల అంగీకారంతో వీరు వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. అల్లు శిరీష్ చివరిసారిగా 2024లో విడుదలైన యాక్షన్-కామెడీ ఫాంటసీ చిత్రం 'బడ్డీ' లో కనిపించారు.




# పెద్ది నుండి సర్‌ప్రైజ్.. అసలు ఈ నటుడిని గుర్తు పట్టలేకపోతున్నాముగా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నేషనల్ అవార్డు విన్నర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి మరో ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో అప్పలసూరి అనే కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ సోమవారం (డిసెంబర్ 29) విడుదల చేశారు. అయితే ఈ పోస్టర్ చూసిన అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పోస్టర్‌లో కనిపిస్తున్న వ్యక్తి ఎవరో గుర్తుపట్టలేక చాలా మంది ఫ్యాన్స్ ముక్కున వేలేసుకున్నారు. తర్వాత అది జగపతి బాబు అని తెలిసి ఆశ్చర్యానికి లోనయ్యారు. స్టైలిష్, పవర్‌ఫుల్ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న జగపతి బాబు, ఈసారి మాత్రం పూర్తిగా భిన్నమైన అవతారంలో దర్శనమివ్వబోతున్నారు. 'పెద్ది' సినిమాలో అప్పలసూరి పాత్ర కోసం జగపతి బాబు పూర్తిగా తన రూపాన్ని మార్చుకున్నట్లు ఈ ఫస్ట్ లుక్ స్పష్టంగా చెబుతోంది. గడ్డం, రఫ్ లుక్, కళ్లలో కనిపించే ఇంటెన్సిటీతో ఆయన పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందో అర్థమవుతోంది. ఈ మధ్య కాలంలో తనకు సరిపోయే బలమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జగపతి బాబు, ఈ సినిమాలో మరో మాస్టర్‌క్లాస్ పర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నాడని టాక్. ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేస్తూ 'పెద్ది' మూవీ టీమ్ తమ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్‌లో పెద్దిలో అప్పలసూరిగా అద్భుతమైన జగపతి బాబు. ఓ బలమైన, ప్రభావవంతమైన పాత్రలో అతని మాస్టర్‌క్లాస్ పర్ఫార్మెన్స్ చూడటానికి సిద్ధంగా ఉండండి. పెద్ది మార్చి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది అని ట్వీట్ చేసింది. ఈ పోస్టర్‌ను రామ్ చరణ్ కూడా తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేస్తూ ప్రశంసలు కురిపించారు. "స్క్రీన్‌కు అతడు తీసుకొచ్చే ఇంటెన్సిటీ మరెవరి వల్లా సాధ్యం కాదు. జగపతి బాబు గారిని పెద్దిలో అప్పలసూరిగా చూడటం చాలా సంతోషంగా ఉంది" అని ట్వీట్ చేశారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.



# మళ్లీ మాతృగడ్డపై ప్రియాంక మోహన్

బహుభాషా నటీనటులకు అడ్వాంటేజ్ ఏమిటంటే ఏదో ఓ భాషలో అవకాశాలు వస్తూనే ఉండటం. అలా 2016లో వంద కథే హెల్లా అనే కన్నడ చిత్రం ద్వారా కథానాయికగా పరిచయం అయిన శాండిల్ వుడ్ బ్యూటీ ప్రియాంక మోహన్. ఆ తరువాత తెలుగులో శ్రీకారం, నాని 'గ్యాంగ్ లీడర్' వంటి చిత్రాల్లో నటించే అవకాశాలను పొందారు.ఆ తరువాత వెంటనే కోలీవుడ్ ఆహ్వానించింది. ఇక్కడ డాక్టర్, డాన్ వంటి హిట్ చిత్రాల్లో నటించారు. సూర్య సరసన ఎదర్కుమ్ తుణిందవన్, ధనుష్‌తో కలిసి కెప్టెన్ మిల్లర్ చిత్రాల్లో నటించారు.

అలా ఈమె చివరిగా ధనుష్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'జాబిలమ్మ నీకు అంత కోపమా' చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్‌లో నటించారు. అదేవిధంగా తెలుగులో ఓజీ చిత్రంలో నటించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రియాంక మోహన్‌ను మళ్లీ మాతృభాష ఆహ్వానించింది. ఈమె చాలా గ్యాప్ తరువాత కన్నడంలో భారీ చిత్రంలో నటిస్తున్నారు. శివరాజ్ కుమార్, యువ నటుడు డాలీ ధనుంజయ హీరోలుగా నటిస్తున్న తాజా చిత్రం 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్..

ఇందులో నటి ప్రియాంక మోహన్ కథానాయకిగా నటిస్తున్నారు. వైశాక్ జే.ఫిలింస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి హేమంత్ ఎం.రావ్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈ చిత్రంలో నటి ప్రియాంక మోహన్ ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేశారు. అది ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తాను ఇంతకుముందు నటించిన చిత్రాలకు పూర్తి భిన్నంగా నటనకు అవకాశం ఉన్న పాత్రను ఈ చిత్రంలో పోషిస్తున్నట్లు ప్రియాంక మోహన్ పేర్కొన్నారు.




# అఖండ 2తో మరోసారి సత్తా చాటిన బాలయ్య.. యూఎస్ మార్కెట్‌లో అరుదైన రికార్డు

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా, సంయుక్త మీనన్ హీరోయిన్‌గా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన భారీ అవైటెడ్ సీక్వెల్ 'అఖండ 2' బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌తో దూసుకెళ్తోంది. కొన్నేళ్ల క్రితం సంచలన విజయం సాధించిన 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ 2: తాండవం' పేరుతో విడుదలైన ఈ చిత్రం, మిశ్రమ స్పందనలు వచ్చినప్పటికీ బాలయ్య రికార్డుల పరంపరను కొనసాగిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికా మార్కెట్‌లో బాలకృష్ణకు ఉన్న క్రేజ్ మరోసారి రుజువైంది. 'అఖండ 2'తో కలిపి బాలయ్య వరుసగా ఐదు సినిమాలు యూఎస్‌లో 1 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్ల మార్క్‌ను అందుకోవడం విశేషంగా మారింది. ఈ జాబితాలో అఖండ 1, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్, అఖండ 2 ఉన్నాయి. సీనియర్ హీరోగా ఇలా వరుసగా ఐదు సినిమాలు ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం చాలా అరుదైన రికార్డుగా నిలుస్తోంది. ఇదే కాకుండా, బాలయ్య నార్త్ అమెరికాలో మొత్తం ఆరు 1 మిలియన్ డాలర్ల సినిమాలు కలిగిన ఏకైక సీనియర్ హీరోగా కూడా రికార్డు సృష్టించారు. ఈ లిస్ట్‌లో 'గౌతమీపుత్ర శాతకర్ణి' సినిమా కూడా ఉండటం విశేషం. దీంతో టాలీవుడ్ సీనియర్ హీరోలలో యూఎస్ మార్కెట్ విషయంలో బాలకృష్ణదే స్పష్టమైన ఆధిపత్యంగా సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్రిటిక్స్ టాక్ ఎలా ఉన్నా, అభిమానుల మద్దతు మరియు బాక్సాఫీస్ స్థిరత్వంతో బాలయ్య తన మార్కెట్ పవర్‌ను మరోసారి నిరూపించారు. 'అఖండ 2' విజయం నందమూరి అభిమానులకు మాత్రమే కాకుండా, సీనియర్ హీరోలకూ స్ఫూర్తినిచ్చే రికార్డుగా నిలుస్తోంది. ఇక బాలయ్య ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ప్రస్తుతం ఎన్బీకే 111 చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. వచ్చే ఏడాది చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం కూడా బాలయ్యకి బంపర్ హిట్ అందిస్తుందని విశ్వసిస్తున్నారు.

# 2026లోనైనా మంచి పాలన అందించండి

కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, "2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి" అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర వేడుకల ముందు రోజు ఎక్స్ వేదికగా ఖర్గే సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందులో ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 2025లో ఉద్యమించిన రెండు ప్రధాన అంశాలు- ఎంఎన్ఆర్ఈజీఏ ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ విషయాలను గుర్తు చేశారు.



**కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బ!**

దేశంలో పేదల పని చేసే హక్కును, ప్రజల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఎంఎన్ఆర్ఈజీఏను రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడం ద్వారా కోట్లాది పేదల జీవనాధారాన్ని దెబ్బతీశారని అన్నారు. అలాగే సరైన సన్నాహాలు లేకుండా, బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల లక్షలాది మందికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు.

**రాష్ట్రాలపై భారం**

ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025పై కూడా ఖర్గే అభ్యంతరం తెలిపారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కి పెంచినప్పటికీ, మహాత్మా గాంధీ పేరు తొలగించడం, కేంద్ర-రాష్ట్రాల మధ్య 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం పెంచుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది.

**1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం**

ఆర్థిక అంశాలపై కూడా ఖర్గే తీవ్రంగా స్పందించారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చరిత్రలో తొలిసారిగా 91 మార్కును తాకిందని గుర్తు చేశారు. రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లు విక్రయించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని, టాప్ 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. యువ నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, పేపర్ లీక్ మాఫియా ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు.

**ప్రధాని మోదీ మౌనమెందుకు?**

అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రధాని మోదీపై ఖర్గే పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు వేశారు. భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని పలుమార్లు చెప్పారని, తాజాగా చైనా కూడా అలాంటి ప్రకటనలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ విషయాలపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. మణిపూర్ పరిస్థితి, ద్రవ్యోల్బణం, జీఎస్టీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, ఢిల్లీతో పాటు ఉత్తర భారతంలో వాయు కాలుష్యం, పర్యావరణ నాశనం వంటి అంశాలను కూడా ఖర్గే తన ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. "2025లో కూడా బీజేపీ దోపిడీ, అవినీతి, చెడు పాలన దేశ ప్రజలపై భారంగా నిలిచాయి"అని వ్యాఖ్యానించారు.

**స్పష్టమైన సంస్కరణల ఫలితం: బీజేపీ**

అయితే ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ స్పందించింది. భారతీయ జనాత పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ, "భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది నినాదాలతో కాదు, మోదీ ప్రభుత్వం చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితం. కాంగ్రెస్ పాలనలో విధాన స్థబ్దత ఉంటే, మోదీ ప్రభుత్వం విధాన అమలుతో ఫలితాలు చూపింది" అని ఖర్గే ఆరోపణలను తిప్పికొట్టారు.

# అమల్లోకి కొత్త ఇమ్మిగ్రేషన్

**న్యూఢిల్లీ :** అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం గ్రీన్ కార్డ్ హోల్డర్లకు, అంటే అమెరికాలో శాశ్వత నివాసం ఉన్నవారికి.. అలాగే గ్రీన్ కార్డ్ లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారికి కఠినమైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలను అమలు చేసింది. ఈ నిబంధనల వల్ల అమెరికాలో నివసిస్తున్న పౌరులు కానివారి కష్టాలు పెరగనున్నాయి. అమెరికా పౌరసత్వం లేని వారిపై దీని ప్రభావం నేరుగా పడుతుంది. అమెరికా ప్రభుత్వం ప్రకారం ఈ కొత్త నిబంధనల ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం. అదే విధంగా అక్రమ చొరబాట్లను అరికట్టడం. మీరు కూడా అమెరికాలో నివసిస్తూ, అమెరికా పౌరసత్వం లేనివారైతే ఈ నిబంధనల గురించి తెలుసుకోవడం మీకు చాలా ముఖ్యం. అమెరికాలో శాశ్వత నివాసం ఉంటున్న గ్రీన్ కార్డ్ హోల్డర్లకు సైతం ట్రంప్ నిర్ణయాలతో తలనొప్పులు తప్పడం లేదు. అమెరికా ప్రభుత్వం ఈ కొత్త ఇమ్మిగ్రేషన్ నిబంధనలను దేశవ్యాప్తంగా డిసెంబర్ 26, 2025 నుంచి అమలు చేసింది. ఈ నిబంధనల ప్రకారం అమెరికా పౌరసత్వం లేని వారు, గ్రీన్ కార్డ్ హోల్డర్లతో సహా ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. కొత్త నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి అమెరికా నుండి బయటకు వెళ్లి తిరిగి దేశంలోకి ప్రవేశిస్తే, అతను బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా వెళ్లాల్సి ఉంటుంది. అంటే, అమెరికాలో నివసిస్తున్న పౌరులు కాని వారందరి గుర్తింపు ఇకనుంచి డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. ఇందులో వేలిముద్రలు, ఫోటోలు ఉంటాయిగతంలో అమెరికాలో 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, వృద్ధులకు బయోమెట్రిక్ ప్రక్రియ నుండి మినహాయింపు ఉండేది. దేశంలోకి ప్రవేశించేటప్పుడు లేదా బయటకు వెళ్ళేటప్పుడు వారికి వేలిముద్రలు ఇవ్వడం, ఫోటో తీయించుకోవడం అవసరం లేదు. కానీ కొత్త నిబంధనల అమలులోకి వచ్చాక ఈ




మినహాయింపు రద్దు చేశారు. ఇప్పుడు ప్రతి వయస్సు వారు బయోమెట్రిక్ ప్రక్రియ ద్వారా వెళ్ళవలసి ఉంటుందికొత్త నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ, ఇప్పుడు ఏ వ్యక్తి అయినా అమెరికాలోకి ప్రవేశించినా.. దేశం నుంచి బయటకు వెళ్ళేటప్పుడు రెండు సందర్భాలలోనూ బయోమెట్రిక్ విధానం ద్వారా మాత్రమే వెళ్లే వీలుంటుంది. గతంలో ఈ నిబంధన దేశంలోకి ప్రవేశించేటప్పుడు మాత్రమే వర్తించేది. ఎవరు ఎంతకాలం అమెరికాలో ఉన్నారు. ఎప్పుడు దేశం నుండి బయటకు వెళ్లారనే విషయాలను తెలుసుకోవడం దీని ఉద్దేశ్యం. దాంతోపాటు అక్రమ చొరబాట్లు, గడువు ముగిసినా అమెరికాలో ఉండే వీలు లేకుండా పోతుంది.

**ఎక్కువ కాలం బయట ఉంటే గ్రీన్ కార్డ్‌కు ప్రమాదం**

ఒకవేళ గ్రీన్ కార్డ్ హోల్డర్ ఒక సంవత్సరం కంటే ఎక్కువ రోజు అమెరికా బయట ఉంటే, వారి గ్రీన్ కార్డ్ స్టేటస్‌కు ముప్పు పొంచి ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పుడు అధికారులు వ్యక్తి ప్రయాణ రికార్డులను కూడా పరిశీలిస్తారు. అంటే వారు ఎన్నిసార్లు అమెరికా నుండి బయటకు వెళ్లారు. ఎప్పుడు దేశంలోకి తిరిగి వచ్చారనేది చూస్తారు. కొత్త రూల్స్ ప్రకారం, ఒక వ్యక్తికి అమెరికాకు పరిమిత కాల వ్యవధి వీసా లభించి, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో నివసిస్తే, డిజిటల్ వ్యవస్థ ద్వారా వెంటనే అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకుంటారు.

# కొత్త ఏడాదిగా ఘన స్వాగతం

**న్యూఢిల్లీ :** 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలుప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్యాలెండర్ మారుతున్న వేళ.. కిరిబాటి దీవుల తర్వాత న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం 2026కు ఘన స్వాగతం పలికింది. అక్కడి స్థానిక సమయం ప్రకారం గడియారం ముల్లు 12 దాటగానే.. ఆక్లాండ్ నడిబొడ్డున ఉన్న న్యూజిలాండ్ ఎత్తైన కట్టడం 'స్కై టవర్' బాణసంచా వెలుగులతో మెరిసిపోయింది.సుమారు 5 నిమిషాల పాటు సాగిన ఈ కనువిందులో 3,500 రకాల బాణసంచాను స్కై టవర్ అంతస్తుల నుంచి కాల్చారు. అయితే, అక్కడి వాతావరణం వేడుకలకు కాస్త ఆటంకం కలిగించింది. భారీ వర్షం, ఉరుముల సూచన ఉండటంతో న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లోని పలు చిన్న కమ్యూనిటీ ఈవెంట్లను రద్దు చేశారు. అయినా ప్రధాన వేడుకలు మాత్రం వర్షంలోనే కొనసాగాయి. ఆక్లాండ్ కంటే ముందే, పసిఫిక్ మహాసముద్రంలోని మారుమూల దేశమైన 'కిరిబాటి'లోని ఓ అటోల్ (కిరితిమతి దీవి) ప్రపంచంలోనే తొలిసారిగా 2026లోకి అడుగుపెట్టింది. అక్కడి అనుభవాన్ని ఓ పర్యాటకుడు వివరిస్తూ.. "శాటిలైట్లు లేవు, మనుషుల జాడ లేదు, చిమ్మచీకటి, లెక్కలేనన్ని పీతలు మాత్రమే ఉన్నాయి" అంటూ ప్రకృతి ఒడిలో న్యూ ఇయర్ జరుపుకున్నట్లు తెలిపారు. ఇక 600 మంది జనాభా మాత్రమే ఉండే న్యూజిలాండ్ చాతం ఐలాండ్‌లోనూ కొత్త ఏడాది సంబరాలు జరిగాయి. తెల్లవార్లూ తమ బృందం వేడుకలు చేసుకుంటుందని అక్కడి ఓ హోటల్ యజమాని పేర్కొన్నారు. ప్రపంచంలోని తూర్పు దేశాల నుంచి పడమర వైపునకు కొత్త సంవత్సరం 2026 నెమ్మదిగా విస్తరిస్తోంది. సుమారు 5



నిమిషాల పాటు సాగిన ఈ కనువిందులో 3,500 రకాల బాణసంచాను స్కై టవర్ అంతస్తుల నుంచి కాల్చారు. అయితే, అక్కడి వాతావరణం వేడుకలకు కాస్త ఆటంకం కలిగించింది. భారీ వర్షం, ఉరుముల సూచన ఉండటంతో న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లోని పలు చిన్న కమ్యూనిటీ ఈవెంట్లను రద్దు చేశారు. అయినా ప్రధాన వేడుకలు మాత్రం వర్షంలోనే కొనసాగాయి. ఆక్లాండ్ కంటే ముందే, పసిఫిక్ మహాసముద్రంలోని మారుమూల దేశమైన 'కిరిబాటి'లోని ఓ అటోల్ (కిరితిమతి దీవి) ప్రపంచంలోనే తొలిసారిగా 2026లోకి అడుగుపెట్టింది. అక్కడి అనుభవాన్ని ఓ పర్యాటకుడు వివరిస్తూ.. "శాటిలైట్లు లేవు, మనుషుల జాడ లేదు, చిమ్మచీకటి, లెక్కలేనన్ని పీతలు మాత్రమే ఉన్నాయి" అంటూ ప్రకృతి ఒడిలో న్యూ ఇయర్ జరుపుకున్నట్లు తెలిపారు. ఇక 600 మంది జనాభా మాత్రమే ఉండే న్యూజిలాండ్ చాతం ఐలాండ్‌లోనూ కొత్త ఏడాది సంబరాలు జరిగాయి. తెల్లవార్లూ తమ బృందం వేడుకలు చేసుకుంటుందని అక్కడి ఓ హోటల్ యజమాని పేర్కొన్నారు. ప్రపంచంలోని తూర్పు దేశాల నుంచి పడమర వైపునకు కొత్త సంవత్సరం 2026 నెమ్మదిగా విస్తరిస్తోంది.

## రిటైర్మెంట్ ముందు గొప్ప మనసు..





కర్ణాటకలోని ఓ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్, విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఓ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన సొంత డబ్బుతో 24 మంది విద్యార్థులను విమానంలో బెంగళూరుకు తీసుకెళ్లి, వారిలో కొత్త ఆశలు నింపారు. ఈ ఆదర్శవంతమైన సంఘటన కొప్పల్ జిల్లాలోని బహద్దూరిబండి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరప్ప అందగి, తన పొదుపు నుంచి సుమారు రూ.5 లక్షలు వెచ్చించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయం, రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవించే కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థులకు బయటి ప్రపంచాన్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయనున్న బీరప్ప, పాఠశాలలోని 5 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఒక ప్రత్యేక మెరిట్ టెస్ట్ నిర్వహించి, ప్రతిభ ఆధారంగా ప్రతి తరగతి నుంచి ఆరుగురిని ఎంపిక చేశారు. మొత్తం 24 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిపి 40 మంది బృందం తోరనగల్లులోని జిందాల్ విమానాశ్రయం నుంచి స్టార్ ఎయిర్ విమానంలో బెంగళూరుకు బయలుదేరింది. విద్యార్థులతో పాటు బృందంలోని చాలామందికి ఇదే తొలి విమాన ప్రయాణం కావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తల్లిదండ్రులు, గ్రామస్థులు విమానాశ్రయానికి వచ్చి భావోద్వేగాల మధ్య వారికి వీడ్కోలు పలికారు. రెండు రోజుల ఈ పర్యటనలో విద్యార్థులు బెంగళూరులోని పలు విద్యాసంస్థలను, పర్యాటక ప్రదేశాలను సందర్శించారు. పాఠ్యపుస్తకాలకు మించిన జ్ఞానాన్ని అందించడం, పట్టణ జీవితం, సాంకేతికతపై వారికి అవగాహన కల్పించడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం. ఈ యాత్రను జెండా ఊపి ప్రారంభించిన స్థానిక ఎంపీ రాజశేఖర్ హిత్నాల్, ప్రధానోపాధ్యాయుడు బీరప్ప కృషిని ప్రశంసించారు. ఒక వ్యక్తి నిబద్ధత ఎందరి జీవితాలను మార్చగలదో చెప్పడానికి ఇదొక గొప్ప ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ సంఘటనపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది.

## సీబీఎస్సీ పరీక్షల్లో మార్పులు...



**న్యూఢిల్లీ :** సీబీఎస్ఈ బోర్డు నిర్వహించనున్న 10వ, 12వ తరగతుల పరీక్షల టైం టేబుల్ 2026లో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు సీబీఎస్సీ బోర్డు ప్రకటించింది. మార్చి 3, 2026న జరగాల్సిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. సీబీఎస్సీ పదో తరగతి, 12వ తరగతుల విద్యార్థులకు మార్చి 3న జరగాల్సిన పరీక్షలను రీషెడ్యూల్ చేసినట్లు సీబీఎస్ఈ తన ప్రకటనలో వెల్లడించింది.పరిపాలనాపరమైన కారణాల వల్లనే ఈ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు చేసినట్లు వివరించింది. దీంతో మార్చి 3వ తేదీన పదో తరగతి విద్యార్థులకు జరగాల్సిన పరీక్షను మార్చి 11వ తేదీకి మార్పు చేసింది. అలాగే 12వ తరగతి విద్యార్థులకు మార్చి 3న జరగాల్సిన పరీక్షను ఏప్రిల్ 10వ తేదీకి మార్పు చేసినట్లు ప్రకటనలో తెలిపింది. ఈ మార్పు మినహా మిగతా పరీక్షల తేదీల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేసింది. ఇతర పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని తెలిపింది.కాగా సీబీఎస్సీ బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 17, 2026 నుంచి ప్రారంభమవుతాయి. పరీక్షలు ఆయా తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరగనున్నాయి. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 3న పదో తరగతి విద్యార్థులకు టిబెటన్, జర్మన్, నేషనల్ క్యాడెట్ కార్ప్స్, జపనీస్, స్పానిష్, మిజో, కశ్మీరీ, ఎలిమెంట్స్ ఆఫ్ బుక్ కీపింగ్ అండ్ అకౌంటెన్సీ వంటి పరీక్షలు జరగాల్సి ఉంది. ఇక 12వ తరగతి విద్యార్థులకు ఇదే తేదీన లీగల్ స్టడీస్ పరీక్ష జరగాల్సి ఉంది. తాజాగా మార్చి 3వ తేదీన జరిగే అన్ని పరీక్షలను వాయిదా వేయడంతో ఆయా పరీక్షలు మార్చి 11, ఏప్రిల్ 10 తేదీల్లో జరగనున్నాయి. ఈ మేరకు పాఠశాలలు తమ విద్యార్థులకు వీలైనంత త్వరగా సమాచారాన్ని తెలియజేయాలని బోర్డు సూచించింది.

## రాజస్థాన్‌లో కారులో 150 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం

**పేలుడు పదార్థాలను యూరియా సంచులలో దాచిన నిందితులు**

**వాహనంలో దాదాపు 200 పేలుడు కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల సేఫ్టీ ఫ్యూజ్ వైర్ గుర్తింపు**

**బుండి నుంచి టోంక్‌కు తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు**



రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో 150 కిలోల అక్రమ అమ్మోనియం నైట్రేట్‌తో కూడిన పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యూరియా ఎరువుల సంచులలో దాచి ఉంచిన ఈ పేలుడు పదార్థాలతో పాటు, దాదాపు 200 పేలుడు కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల సేఫ్టీ ఫ్యూజ్ వైర్ (సుమారు 1,100 మీటర్లు)ను కూడా గుర్తించారు. బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాన్ని అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు పేలుడు పదార్థాలను బుండి నుంచి టోంక్‌కు తరలిస్తుండగా పట్టుబడ్డారు. టోంక్ జిల్లా పోలీసులకు నిఘా వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు, బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా యూరియా సంచుల్లో అమ్మోనియం నైట్రేట్ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో సురేంద్ర మోచి, సురేంద్ర పట్వా అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి సేకరించారు, వాటిని ఎందుకు ఉపయోగించాలనుకున్నారు అనే విషయాలపై పోలీసులు వారిని విచారిస్తున్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137